Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 148 | హైదరాబాద్ | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR





## నూరు శాతంవచ్చేది

# బీఆర్ఎస్ ప్రభుత్వమే

## మేము రాగానే హైడ్రాని తీసి చెరువులో వేస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలను అరిగోస పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఏ వర్గం ప్రజలను కదిలించినా దుఃఖం తన్నుకొస్తోందని, ఇదేమి ప్రభుత్వమని కాంగ్రెస్‌పై మండిపడుతున్నారు. గుండె ధైర్యమున్న నాయకుడు జీవన్‌రెడ్డి. రాష్ట్ర భవిష్యత్తు ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. నిబద్ధతతో ప్రజా జీవితంతో పనిచేసిన మంచి నాయకుడిని తక్షణమే బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నా. ఆయనకు ఇతర జిల్లాల్లోనూ అభిమానులున్నారు. ఏ హోదా, పదవి ఉన్నా ప్రాణం పెట్టి పనిచేస్తారు. నిఖార్సైన ప్రజాకార్యకర్తగా అంచెలంచెలుగా ఎదిగారు. - బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

పొద్దున లేస్తే నా చావును కోరుకుంటున్నారు

జీవన్‌రెడ్డిని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నా

జగిత్యాల ప్రజాశీర్వాద సభలో కేసీఆర్

'బీఆర్ఎస్ రావాలె' నినాదమే ప్రతి పల్లెలో వినిపిస్తోందన్న జీవన్‌రెడ్డి

కరీంనగర్-జగిత్యాల: 'రాష్ట్ర సాధన కోసం దేఖ్‌లేంగే.. అని అడుగేశా. ఎగతాళులు.. అవమానాల్ని ఎదురుకొన్నా. జెండా పీకేస్తాడన్నారు. పక్షిలెక్క తిరిగి.. ఉద్యమ కెరటాన్ని ఎగురవేశా. కాలయాపనలు, కొర్రీలతో ఇదే కాంగ్రెస్ ముప్పు తిప్పలు పెట్టింది. అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. తెచ్చిన రాష్ట్రాన్ని పదేళ్లు సుభిక్షంగా పరిపాలిస్తే.. ఇప్పుడు ఆగం చేస్తున్నారు. అందుకే మళ్లీ మనమంతా తెలంగాణ పునర్నిర్మాణానికి నడుం బిగించాలి. ఈ ప్రభుత్వాన్ని

- మిగతా 2వ పేజీలో





# ఇక బలీయ బంధం

2030కి 50 బిలియన్ డాలర్లకు వార్షిక వాణిజ్యం

ఏడాదిలోగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం

ఉన్నతీకరణ భారత ప్రధాని మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ నిర్ణయం

కీలక రంగాల్లో పరస్పర సహకారానికి 15 ఒప్పందాలపై ఇరుదేశాల సంతకాలు

న్యూఢిల్లీ: ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, దక్షిణ కొరియా నిర్ణయించుకున్నాయి. వార్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసి.. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చాలని తీర్మానించాయి. అంతేకాకుండా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం

- మిగతా 2వ పేజీలో



# సందిగ్ధంలో చర్చలు!

ఒమన్‌లో ఇరాన్ నౌకపై అమెరికా దాడి.. స్వాధీనం

ప్రతిగా డ్రోన్లతో విరుచుకుపడిన ఇరాన్

రెండో దఫా చర్చలకు అమెరికా బృందం

హార్మూజ్ దిగ్బంధం, తమ నౌకపై దాడితో చర్చలకు రాబోమన్న ఇరాన్

చర్చలకు రావాలని ఇరాన్‌కు నచ్చజెప్పున్న పాకిస్తాన్

రేపటితో ముగుస్తున్న కాల్పుల విరమణ గడువు

2వ పేజీలో



## రూ.198 కోట్లతో

# కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణం

### భూమి పూజ చేసిన సీఎం రేవంత్

వరంగల్, మహదేవ్‌పూర్, కాళేశ్వరం, కాటారం: కాళేశ్వరంలో రూ.198 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి సోమవారం భూమిపూజ చేశారు. రూ.3.71కోట్ల ఆర్టీసీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం, అడ్లూరి, వివేక్, ఎంపీ వంశీకృష్ణ, దేవాదాయశాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులున్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయంత్రం 4గంటలకు కాళేశ్వరం చేరుకున్నారు. అర్చకులు సీఎంకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కాళేశ్వర-ముక్తీశ్వరాలయాన్ని సందర్శించి స్వామివారికి పూజలు చేసిన ముఖ్యమంత్రి... మంత్రుల బృందంతో కలిసి మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. అక్కడ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. రాత్రి 7.45 గంటల సమయంలో కాటారం మండలం నస్తూర్‌పల్లిలో రైతు ఉత్సవాలు సభకు చేరుకున్న సీఎం 8.45 వరకు ప్రసంగించారు.



# ప్రతిపక్ష హోదా దక్కనీయం

2034 వరకు మాదే అధికారం

40 ఏళ్ల పాటు పదవులిస్తే కాంగ్రెస్‌ను జీవన్‌రెడ్డి మోసం

రెండు విడతల్లో రైతు భరోసాకి రూ.5,700 కోట్లు ఇచ్చాం..

వచ్చే నెలలో మరో రూ.3,300 కోట్లు ఇస్తాం

నస్తూర్‌పల్లి బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి

నస్తూర్‌పల్లి: 'వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా దక్కకుండా చేస్తాం. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫాంహౌస్‌లో పడుకున్న ఆయన మళ్లీ ఎందుకు కావాలని అన్నారు. లక్షల మంది కాంగ్రెస్ జెండా మోస్తే ఈ ప్రభుత్వం వచ్చిందని, 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినందుకు, రుణమాఫీ చేసినందుకు ఈ ప్రభుత్వం పోవాలా? అని ప్రశ్నించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. రెండో విడత రైతు భరోసా నిధుల విడుదల అనంతరం ప్రసంగించారు. "రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలో చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాలో రూ.22 వేల కోట్లు జమ చేశాం. గత విడతలో రైతు భరోసా

- మిగతా 2వ పేజీలో



## ఢిల్లీకి బీఆర్ఎస్

# త్రిసభ్య కమిటీ

కాళేశ్వరం కమిషన్, ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయనిపుణులతో చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ త్రిసభ్య కమిటీ ఢిల్లీ పర్యటనకు వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలతో కూడిన ఈ ప్రతినిధుల బృందం, రాబోయే కీలక న్యాయపరమైన పరిణామాల నేపథ్యంలో అత్యవసరంగా ఢిల్లీకి వెళ్లింది. ప్రత్యేకంగా ఏప్రిల్ 22న తెలంగాణ హైకోర్టు కాళేశ్వరం కమిషన్‌పై తుది తీర్పును వెలువరించనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత ప్రాముఖ్యత ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వచ్చిన ఆరోపణలు, కమిషన్

- మిగతా 2వ పేజీలో



## ప్రతి పరీక్షను ఒకటికి రెండు సార్లు

# నిర్ధారించుకోండి

మేడిగడ్డ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

బ్యారేజీని సందర్శించిన ముఖ్యమంత్రి

ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని సూచన

నవంబరు ఆఖరునాటికి డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం: అధికారులు

ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)

మేడిగడ్డ బ్యారేజీ వద్ద చేసే ప్రతి పరీక్షను ఒకటికి రెండుసార్లు నిర్ధారణ చేసుకొని ముందడుగు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాజెక్టు ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు, పరీక్షలు చేస్తున్న ఏజెన్సీలకు సూచించారు. బ్యారేజీ పునరుద్ధరణలో భాగంగా జరుగుతున్న పలు రకాల పరీక్షలను సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం

- మిగతా 2వ పేజీలో

# సందిగ్ధంలో చర్చలు!

టెహ్రాన్/వాషింగ్టన్/ఇస్లామాబాద్/దుబాయ్: తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటనతో పశ్చిమాసియాలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఇరాన్--అమెరికా యుద్ధంలో రెండో దశ శాంతి చర్చలు ముందుకుసాగడం ప్రశ్నార్థకంగా మారింది. తమ ఆధీనంలో ఉన్న హార్మూజ్ జలసంధిని అమెరికా హఠాత్తుగా దిగ్బంధించడంతో ఇప్పటికే గుర్రుమీదున్న ఇరాన్ ఆదివారం తమ వాణిజ్య నౌకపై అగ్రరాజ్య నావికాదళం దాడిచేసి స్వాధీనం చేసుకోవడంతో పట్టరాని ఆవేశంతో ఊగిపోతోంది. దీంతో అమెరికాతో రెండో దఫా చర్చలకు కూర్చునేదేలేదని తెగేసి చెప్పింది. “రెండువారాల కాల్పుల విరమణను అమెరికా ఉల్లంఘించింది. హార్మూజ్‌ను దిగ్బంధించింది. మా ‘తౌస్కా’ కార్గో నౌకపై దాడి చేసి స్వాధీనంచేసుకుంది. అందుకే మా బృందాన్ని ఇస్లామాబాద్‌కు పంపట్లేదు. శుద్ధిచేసిన యురేనియంను అప్పగించడంపై ఏనాడూ అమెరికాతో చర్చించలేదు” అని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘేల్ సోమవారం స్పష్టంచేశారు. దీంతో ఇప్పటికే రెండో దశ చర్చలకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన పాకిస్తాన్ వెనువెంటనే రంగంలోకి దిగింది. అటు ఇరాన్‌ను బ్రతిమాలుతూనే హార్మూజ్ దిగ్బంధం, నౌకపై దాడి అంశాల్లో పట్టువిడుపులు ఉండాలని అమెరికాకు హితబోధ చేస్తోంది. చర్చల కోసం ఈజిప్ట్ సైతం ఇరాన్‌ను ఒప్పించేందుకు తన వంతు ప్రయత్నంచేస్తోంది. దీంతో చర్చలకు యత్నాలు ఏమేరకు ఫలిస్తాయో, అవి నేటి చర్చల్లో ఏ స్థాయిలో ప్రతిఫలిస్తాయో చూడాల్సిందే.

### హెచ్చరిక, దాడి, స్వాధీనం..

హార్మూజ్ జలసంధిని దిగ్బంధించడంతోపాటు తమ నౌకాశ్రయాల మీదుగా ఏ ఒక్క నౌక బయల్దేరకుండా అడ్డుకుంటూ అమెరికా చేస్తున్న చేష్టలతో ఇరాన్‌కు చిర్రెత్తుకొస్తోంది. దీనికి తోడు ఆదివారం గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో హార్మూజ్ దిశగా వస్తున్న 900 అడుగుల పొడవైన భారీ ఇరాన్ వాణిజ్య నౌక ‘తౌస్కా’ను అమెరికా ఆదివారం స్వాధీనంచేసుకుంది. ఇరాన్‌లోని బందాస్ అబ్బాస్‌పోర్ట్‌కు వెళ్లేందుకు దుస్సాహసం చేయకుండా తక్షణం ఉన్నచోటే ఆగిపోవాలని తొలుత అమెరికా నావికాదళాలు హెచ్చరించాయి. దాదాపు ఆరుగంటలపాటు ఈ హెచ్చరికలు చేశారు. అయినా సరే తౌస్కా అలాగే ప్రయాణాన్ని కొనసాగించడంతో అమెరికా గైడెడ్ మిస్సైల్ విధ్వంసక నౌక ‘యూఎస్ఎస్ స్ప్రుయెన్స్’ దాడిచేసింది. తౌస్కాలోని ఇంజిన్ రూమ్‌పైకి కాల్పులు జరిపింది. తర్వాత యూఎస్ఎస్ ట్రిపోలీ నౌక, హెలికాప్టర్లలో అమెరికా నావికాదళాలు ‘తౌస్కా’ను సమీపించి స్వాధీనం చేసుకున్నాయి. తమ నౌకను అమెరికా స్వాధీనం చేసుకుందన్న వార్త తెల్సి ఇరాన్ ప్రతిదాడికి దిగింది. ఒమన్ సముద్రంలో ఉన్న అమెరికా నౌకలపైకి డ్రోన్ల దండును పంపి దాడిచేసింది.

### గడువు పొడిగించబోను: ట్రంప్

తాత్కాలిక కాల్పుల విరమణ గడువును పొడిగించబోనని సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇరాన్ ప్రతినిధి బృందం ఇంకా పాకిస్తాన్‌కు రాని నేపథ్యంలో రెండో దఫా చర్చలపై సందిగ్ధం నెలకొన్న వేళ ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేయడం గమనార్హం. “ అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రంతో తాత్కాలిక కాల్పుల విరమణ గడువు ముగుస్తుంది. ఆలోపు ఇరాన్ మాతో శాంతిచర్చలు పూర్తిచేసి ఒప్పందం కుదుర్చుకోవాలి. గడువును పొడిగించడం అనేది దాదాపు అసాధ్యం. ఒప్పందం కుదరకపోతే దాడులు తథ్యం” అని ట్రంప్ అన్నారు. దీనిపై ఇరాన్ స్పందించింది. “అసంబద్ధ, అతి డిమాండ్లతో అమెరికా చర్చల ప్రక్రియను సంక్లిష్టంగా మార్చేసింది. అలాంటి అమెరికాతో మరోసారి చర్చలకు సిద్ధపడబోం. అమెరికా దౌత్యమోసానికి మేం బలికాబోం” అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ వ్యాఖ్యానించారు. గడువు పొడిగించబోనని ట్రంప్ ప్రకటించిన కొద్దిసేపటికే పెజెష్కియాన్ మాట్లాడటం గమనార్హం. చర్చల కోసం అమెరికా బృందం మంగళవారం పాకిస్తాన్‌కు బయల్దేరే ఆస్కారముంది. ఈ విషయాన్ని అమెరికా అధికారులు ధృవీకరించలేదు.

చర్చలకు ప్రతినిధి బృందాలను పంపాలని ఇరాన్‌ను పాక్ కోరింది. ఈ మేరకు సోమవారం ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీతో పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడారు. చర్చల పర్వం మరింత ముందుకు సాగాల్సిన ఆవశ్యకతను అరాఘ్చీకి ఇషాక్ వివరించారు.

# ఇక బలీయ బంధం

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది లోగా మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయానికొచ్చాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ సోమవారం ఢిల్లీలో సమావేశయ్యారు. ఇరుదేశాల మధ్య స్నేహ సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కీలక రంగాల్లో సరస్పర సహకారానికి సంబంధించి ఇరుదేశాల మధ్య 15 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇంధనం, రక్షణ, అరుదైన ఖనిజాలు, నౌకా నిర్మాణం, సెమీకండక్టర్ల వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని మోదీ, లీ జే మ్యూంగ్ నిర్ణయించారు. ఇండియా--సౌత్ కొరియా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ఒక ఉమ్మడి వ్యూహాత్మక విజన్‌ను ఆవిష్కరించారు. నౌకా నిర్మాణం, నౌకా రవాణా, సముద్ర రవాణా రంగాల్లో భాగస్వామ్యం కోసం ఒక సమగ్ర విధానాన్ని భారత్, దక్షిణ కొరియా విడుదల చేశాయి. ఇంధన భద్రతపై ఒక సంయుక్త ప్రకటనను సైతం వెలువరించాయి.

### భారత్‌లో కొరియన్ పారిశ్రామిక టౌన్‌షిప్

2010లో అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని ఉన్నతీకరించడమే లక్ష్యంగా చర్చలను పునఃప్రారంభించడంపై ఒక ఉమ్మడి ప్రకటనపై భారత్, దక్షిణకొరియా సంతకాలు చేశాయి. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకొనే చర్యల్లో భాగంగా భారత్‌లో కొరియన్ పారిశ్రామిక టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకారం కుదిరింది. వాతావరణ మార్పు, ఆర్కిటిక్, సముద్ర సహకారంపై చర్చల కోసం న్యూఢిల్లీ, సియోల్ ‘ఎకనామిక్ సెక్యూరిటీ డైలాగ్’తోపాటు విదేశాంగ మంత్రిత్వ శాఖల ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ప్రారంభించాయి. పశ్చిమాసియా పరిణామాలపై మోదీ, లీ జే మ్యూంగ్ చర్చించుకున్నారు. ఇండో–పసిఫిక్‌ప్రాంతంలో చైనా దూకుడు పెరుగుతుండడం కూడా చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో శాంతియుత, స్థిరమైన, సమ్మిళిత ఇండో--పసిఫిక్ దిశగా ఉమ్మడి ప్రయత్నాలను బలోపేతం చేస్తామని భారత్, దక్షిణ కొరియా తేల్చిచెప్పాయి. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో తమ రెండు దేశాలు శాంతి, స్థిరత్వ సందేశాన్ని అందిస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య ప్రస్తుతం వార్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు చెప్పారు. దీన్ని 2030 నాటికి 50బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థ, చట్టబద్ధమైన పాలన పట్ల గౌరవం అనేవి రెండు దేశాల డీఎన్ఏలో ఉన్నాయని ఉద్ఘాటించారు.

# ఢిల్లీకి బీఆర్ఎస్ త్రిసభ్య కమిటి

(మొదటి పేజీ తరువాయి)

విచారణల తరువాత వెలువడనున్న ఈ తీర్పు బీఆర్ఎస్‌కు రాజకీయంగా కీలకంగా మారనుంది. ఈ పరిస్థితుల్లో ప్రతికూల తీర్పు వచ్చినా వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలపై కమిటీ, సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. మరోవైపు ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై కూడా బీఆర్ఎస్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ కేసులో తదుపరి న్యాయపరమైన కార్యాచరణను ఖరారు చేసే దిశగా కమి టీ కార్యాచరణ చేపట్టనున్నది. ఫిరాయింపుల అంశంపై చట్టపరంగా బలమైన వాదనలు సిద్ధం చేయడం, అవసరమైతే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేయడం వంటి అంశాలపై నిపుణులతో సమగ్రంగా చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఢిల్లీలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో సమావేశాలు వ్యూహాత్మకంగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే తీసుకోవాల్సిన నిర్ణయాలు, దానికి అనుగుణంగా న్యాయపరమైన అడుగులు ఎలా వేయాలి అన్న దానిపై స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఈ ఢిల్లీ పర్యటన ద్వారా బీఆర్ఎస్ రాబోయే న్యాయపరమైన పోరాటాలకు ముందుగానే సిద్ధమవు తోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## నూరు శాతంవచ్చేది

# బీఆర్ఎస్ ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి)

నిలదీయాలి. రాజకీయ శక్తుల పునరేకీకరణతో జగిత్యాల వేదికగా యుద్ధాన్ని ప్రారంభించాలి. జగిత్యాల యుద్ధం జగిత్యాల ప్రజల వంతు అయితే.. తెలంగాణ యుద్ధం కేసీఆర్ వంతు. నూటికి నూరు శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది’ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి నిర్వహించిన ప్రజాశీర్వాద బహిరంగ సభకు విచ్చేసిన కేసీఆర్ మాజీ మంత్రి జీవన్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి, ఆలింగనం చేసుకున్నారు. జీవన్‌రెడ్డితోపాటు మరో 40 మంది ముఖ్య నాయకులకు వేదికపై కేసీఆర్ కండువా కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘రాష్ట్ర ఆర్థిక ఆదాయం ఎందుకు దిగజారిపోయింది? నేను ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్ భూముల ధరలు ఎట్లుండేవి? తారు రోడ్డుపక్కన ఉన్న భూములు రూ.కోట్లు పలికేవి. ఆడబిడ్డ తండ్రికి అరెకరం అమ్మి బిడ్డ పెళ్లి చేస్తాననే ధీమా ఉండేది. ఇప్పుడు భూమి కొనేటోడు కరవైండు. రైతులు ఆగమాగమవుతున్నారు. సన్నాలకు బోనస్ బోగసయ్యింది, మంచినీళ్లకు గోస తప్పట్లేదు, మక్కలు కొనట్లేదు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు మళ్లీ ప్రారంభమయ్యాయి, ఉద్యోగులు బాధపడుతున్నారు, విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిపడ్డారు, సింగరేణిని సర్వనాశనం చేశారు, భూకబ్జాలు చేస్తున్నారు, పాలమూరు–రంగారెడ్డిని పూర్తి చేయకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది.

### ఒక్క కొత్త పథకం పెట్టింది లేదు..

‘ఆరు గ్యారంటీలు.. 420 హామీలు అమలు చేస్తామన్నారు. కానీ, ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షించి ఒక్క కొత్త పథకాన్ని కూడా అమలు చేయలేదు. ఉన్న పథకాలను మూలకు పడేశారు. ఏ రంగంలోనూ ప్రగతి కనిపించడం లేదు. నీటిపారుదలను పట్టించుకోవడం లేదు. పట్టణ, గ్రామీణాభివృద్ధి రంగంలో ఏమీ జరగడం లేదు. మేము పల్లె ప్రగతితో దేశానికి ఆదర్శంగా నిలిచాం. వైకుంఠధామాలు కట్టాం, క్రీడాప్రాంగణాలు నిర్మించాం, ఊరూరికి ట్రాక్టర్లు అందించాం. ఇప్పుడవన్నీ మూలకు పడ్డాయి. ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి పంచాయతీలకు పైసలిచ్చాం. ఇప్పుడు మున్సిపాలిటీలు మురికి కూపాలయ్యాయి. జీవన్‌రెడ్డి లాంటి గొప్ప నాయకుడే.. ఈరోజు ‘రాష్ట్రంలో కాంగ్రెస్ పోవాలె.. బీఆర్ఎస్ రావాలె’ అంటున్నారు. ఇది ఆయనొక్కరి మాటే కాదు. రాష్ట్ర ప్రజలందరి మాట. ఏదేమైనా మనం మళ్లీ కచ్చితంగా అధికారంలోకి రావాలి.

### మీటర్ల మీద యుద్ధం చేద్దాం

‘చీకట్లో దడుచుకుంటే చెట్టే నీ చుట్టూ అరణ్యమై భయపెడ్తది. గుండె ధైర్యంతో అడుగేస్తే అదే నీ వెంట సైన్యమైతదీ’ అని జగిత్యాల జిల్లాకు చెందిన కవి అలిశెట్టి ప్రభాకర్ చెప్పినట్లు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒక్కడిగా కదిలి ప్రజల సహకారంతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అసెంబ్లీలో ప్రణయ్ భాస్కర్ తెలంగాణ అని మాట్లాడితే ఆ పదాన్ని నిషేధించారు. భయంకరమైన వివక్ష చూపారు. భాష మీద.. బతుకు మీద దాడి చేశారు. మన వనరులు, ఆస్తులు దోపిడీ చేసి బికారులుగా మార్చి వదిలిపెట్టారు. పాలమూరు జిల్లాల్లో గంజి కేంద్రాలు నడిపిన పరిస్థితి ఉండేది. అప్పటి కాంగ్రెస్, తెదేపా పాలనలో మన బతుకులు ఆగమయ్యాయి. కట్టు బానిసల్లా మన పరిస్థితి ఉండేది. అలాంటి సమయంలో పోరాడి ప్రత్యేక తెలంగాణను సాధించుకున్నాం. మన



జీవితాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ విద్యుత్ మీటర్ల బాంబులు పెట్టబోతోంది. కేంద్రం వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టాలని నాపై ఒత్తిడి తెచ్చినా ఒప్పుకోలేదు. రూ.30 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వం నిధులను వదులుకున్నాను. మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధుల కోసం అంగీకరించి మీటర్లు పెట్టడానికి సిద్ధమవుతోంది. మనమంతా మీటర్లకు వ్యతిరేకంగా యుద్ధం చేద్దాం.

### గప్పాలు కొట్టడం కాదు..

ఐదేళ్లలో ఇంటింటికి నల్లా నీళ్లు ఇవ్వకుంటే ఓట్లు అడగనని చెప్పిన ముఖ్యమంత్రిని నేను. వందశాతం చెప్పింది చేశాం. ఇవ్వని హామీలను కూడా అమలు చేశాం. పాలన అంటే.. గప్పాలు కొట్టడం.. ఇంతింత అడ్డం పొడువు మాట్లాడటం కాదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టాలి. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలి అని మాట్లాడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగదు. ప్రజల ఆశీర్వాదాలు నాతో ఉన్నాయి. చివరి శ్వాస వరకు పని చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం. కరెంట్‌కు ఏమైంది.. కాకి ఎత్తుకుపోయిందా? వీరికి పాలన అప్పగించక ముందు 7 వేల మెగావాట్లను 20 వేలకు పెంచుకుని 24 గంటలూ సరఫరా చేశాం. ప్రస్తుతం ప్రజలు కరెంటు సమస్యతో కష్టాలు పడుతున్నట్లు పేపర్లలో ఫొటోలు వస్తున్నాయి. ఓట్ల సమయంలో వారికి వేస్తే దెబ్బతింటారని నేను చెప్పినా వినకుండా.. కొందరు వారికే ఓట్లేశారు. 1.75 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయాం. పొదరిల్లులాగా మార్చిన రాష్ట్రాన్ని ఈ దుర్మార్గులు ఆగం చేశారు. మా అంత సిపాయి లేదని గొప్పలు కొట్టుకోవడం తప్ప వీళ్లు చేసిందేమీ లేదు. అడ్డగోలుగా నోటికొచ్చిన మాటలు చెప్పి.. అర్రాస్ లెక్క హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు.

### ఇన్నాళ్లు అవకాశం ఇచ్చా..

ఇన్నాళ్లూ వాళ్లేం చేస్తారో చేయనివ్వమని.. అవకాశమిచ్చాను. బయటకు రాలేదు.. మాట్లాడలేదు. కానీ, చిల్లర మాటలు తప్ప.. నిర్మాణాత్మకమైన కార్యక్రమం, గొప్ప పథకం ఒక్కటి అమలు చేయలేదు. నేను రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్ది కేంద్రం అవార్డులు ఇచ్చే స్థాయికి తీసుకెళ్లి వడ్డించిన విస్తరిలెక్క ఇస్తే.. వీళ్లు ఆగం చేస్తున్నారు. యూరియా యాప్‌లతో రైతులు కాళ్లు వాపులొచ్చేలా తిప్పుతూ ఇబ్బంది పెడుతున్నారు. నేను సభలు పెడతా అనగానే పైసలు ఇచ్చి అభివృద్ధి అంటున్నారు. రూ.75 వేల కోట్లు రైతుబంధుకు ఇబ్బంది రాకుండా వేశాం. ఇప్పుడు నెలకింత వేస్తామంటున్నారు’ అని కేసీఆర్ విమర్శించారు.

### కూల్చివేతలు. కాల్చివేతలేనా.. ఇదేమి హైడ్రా...!

ఏమి హైడ్రా ఇది. పేదల ఇళ్లు కూల్చడంలో అంత దూకుడెందుకు? బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం పెట్టి హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం. మూసీ వెంబడి 10 వేల మంది పేదల ఇళ్లు కూలగొట్టడం ధర్మమేనా? వాళ్లకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఏదైనా మంచి చేయాల్సి వస్తే.. సులభంగా, ఇబ్బంది లేకుండా చేయాలి. మేము 3.50 లక్షల మంది పేదలకు పట్టాలిచ్చాం. హైదరాబాద్ చుట్టు పక్కల స్థలాలిచ్చాం. మిషన్ కాకతీయలో రాష్ట్రవ్యాప్తంగా 40 వేల చెరువులను ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా బాగు చేశాం. పీసీసీ అధ్యక్షుడు నిజామాబాద్‌లోనూ హైడ్రా మాదిరిగా నిడ్రా తెస్తామంటున్నారు. జగిత్యాలలో జిడ్రా తెస్తారేమో! ఇవన్నీ వాళ్ల భూముల దందాల కోసమే చేస్తున్నారు. ఇదొరకమైన దోపిడీ, గూండాగిరి. కూల్చివేతలు.. కాల్చివేతలు తప్ప ఏమీ లేదు.

### రైతు భరోసా కోసం ఇంకో సభ పెట్టాలా..?

‘నేను జగిత్యాలలో సభ పెడుతున్నా అనగానే కాటారంలో రైతుభరోసా డబ్బులు వేశారు. మళ్లీ ఏమైనా నిధులు ఇవ్వాలంటే నేడు ఎక్కడైనా ఇంకో సభ పెట్టాలా?’ అని కేసీఆర్ ఎద్దేవా చేశారు.

### 20 నెలలు ఉసురు పోసుకున్నారు: జీవన్‌రెడ్డి

క్రమశిక్షణ గల కార్యకర్తగా కాంగ్రెస్‌లో కొనసాగిన తాను మానసికంగా ఇబ్బంది పడ్డానని, 20 నెలలు తన ఉసురు పోసుకున్నారని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ.. ‘కేసీఆర్ పెద్ద మనసుతో పార్టీలోకి స్వాగతించారు. ఆయన హయాంలోని మంచి పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. రైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. కల్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది. కేసీఆర్ అంటే తనకు గౌరవం ఉంది. గొప్ప నాయకత్వ లక్షణమున్న నాయకుడు. గతంలో పార్టీలు వేరైనా నేను అడిగిన అభివృద్ధికి సహకరించారు. రోళ్ల వాగు ప్రాజెక్ట్‌కు తోడ్పాటునిచ్చారు. అభివృద్ధికి సంకేతం బీఆర్ఎస్ అని గర్వంగా చెబుతున్నా. కేసీఆర్ దూరదృష్టి వల్ల కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాయి. విద్య, వైద్య రంగాల్లో మంచి మార్పులు వచ్చాయి. అల్పసంఖ్యాక వర్గాలకు గురుకులాలతో మేలు జరిగింది. ప్రాణహిత, గోదావరి నదీజలాల విషయంలో మహారాష్ట్ర ఒప్పందంతో అప్పట్లో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకుని కాళేశ్వరం ఫలాలు ప్రజలకు అందించారు. ప్రకృతి సహకరించడంతో ఈ ప్రభుత్వం నెట్టుకొస్తోంది. కరవు వస్తే కష్టమే. రెండు పిల్లర్లు కుంగితే సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డకు వచ్చారు. కాళేశ్వరం కూలేశ్వరం అని మాట్లాడిన సీఎం మళ్లీ అక్కడికి వచ్చి పరిశీలిస్తున్నారు. ‘రేవంత్‌రెడ్డి పోవాలె.. కేసీఆర్ రావాలె.. కాంగ్రెస్ పోవాలె.. బీఆర్ఎస్ రావాలె’ అనే నినాదమే ప్రతి పల్లెలో వినిపిస్తోంది. కేసీఆర్ నాయకత్వం తెలంగాణ పునర్నిర్మాణానికి అవసరం’ అని పేర్కొన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షకు ఈ సభ అద్దం పడుతోందన్నారు. మాజీ మంత్రి ఎల్.రమణ మాట్లాడుతూ.. మరోసారి రాజకీయ జైత్రయాత్రకు జగిత్యాల వేదిక కాబోతుందన్నారు. ఉద్యమ సమయంలో ఈ జిల్లా అండగా నిలిచిందన్నారు. సభలో ఎమ్మెల్సీలు రవీందర్‌రావు, మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రతిపక్ష హోదా దక్కనీయం

(మొదటి పేజీ తరువాయి)

కింద రూ.9 వేల కోట్లు తొమ్మిది రోజుల్లోనే జమ చేశాం. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ.5,700 కోట్లు విడుదలచేశాం. మిగిలిన రూ.3,300 కోట్లు వచ్చే నెలలో ఇస్తాం.

### రైతు సంక్షేమమే మా విధానం

రైతు సంక్షేమం కాంగ్రెస్ నినాదం కాదు. విధానం. వైఎస్ చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి దేశంలోనే మొదటిసారి ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారు. మన్మోహన్‌సింగ్ ఒక్క కలంపోటుతో రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేశారు. నేను ములుగు నుంచి, భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా నుంచి పాదయాత్రలు చేసి రైతులకు రుణమాఫీ హామీ ఇచ్చి నెరవేర్చాం. రైతు భరోసా ద్వారా వారి కళ్లల్లో ఆనందం తాండవిస్తోంది. దేశంలో వరి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. రైతులు పండించిన వరితో 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం.

### ప్రజాపాలన పోవాలా?

కేసీఆర్‌కు పదవి దక్కకపోతే ప్రజా పాలన పోవాలా.. నేరెళ్లలో ఎస్సీలను ఇసుక లారీలతో తొక్కించినందుకు మళ్లీ వారు రావాలా? నేరెళ్లలో దళితులను అణచివేసినందుకు, ఖమ్మం జిల్లాలో గిరిజన రైతులకు బేడీలు వేసినందుకు రావాలా. ఉద్యోగ పరీక్షల ప్రశ్నపత్రాలను జిరాక్స్ సెంటర్లలో అమ్మి లక్షల మంది ఉసురు తీసుకున్నవారు అధికారంలో రావాలని కోరుకునేందుకు నోరెలా వచ్చింది. రూ.8వేల కోట్లతో 2.58 కోట్ల టన్నుల బియ్యం కొంటున్నాం. గత పాలకులు పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా కట్టలేదు. ఉండడానికి ప్రగతిభవన్, వాస్తుకోసం సచివాలయం కట్టించారు. పేదలకు మాత్రం ఇళ్లు లేవు. మేం వచ్చాక 4.5 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం. మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. రూ.500 సిలిండర్ ఇస్తున్నాం. మీ హయాంలో ఏ ఆడబిడ్డా బతుకమ్మ చీర కట్టలేదు. మేం ఇచ్చిన పాలపిట్ట రంగు చీరలను మహిళలు ఎంతో ఇష్టంగా కట్టుకుంటున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం. ప్రపంచానికే ఆదర్శంగా మేడారంలో సమ్మక్కసారలమ్మ ఆలయాన్ని నిర్మించాం. వేములవాడ రాజన్న, భద్రాచల సీతారామ ఆలయం, కాళేశ్వరాన్ని అభివృద్ధి చేస్తున్నాం. బాసర నుంచి భద్రాచలం వరకు సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నందుకు ప్రజా ప్రభుత్వం పోవాలా?

### జీవన్‌రెడ్డి చరిత్ర తెలుసు

కేసీఆర్ ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్దమనిషి జీవన్‌రెడ్డి చెప్పాలి. ఆయన చరిత్ర, మచ్చలన్నీ నాకు తెలుసు. జీవన్‌రెడ్డికి 1983లో ఎన్టీఆర్ టికెట్ ఇచ్చి మంత్రిని చేస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచి నాదెండ్ల భాస్కరరావు సోపతి పట్టారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఈ 40 ఏళ్లలో 14 సార్లు కాంగ్రెస్ బీ ఫాం ఇచ్చి గౌరవించింది. ఓడిపోయినా పదవులు ఇచ్చింది. 2023లో అందరూ గెలిస్తే ఆయన ఓడిపోయారు. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతే ఎంపీ టికెట్ ఇచ్చినా గెలవలేదు. ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు ఆయన కుటుంబానికి వచ్చేలా చూసుకున్నారు. కార్యకర్తలను ఎదగనీయలేదు. ఆయన కుటుంబానికి ఊడిగం చేసినా గాంధీభవన్‌ను కూడా చూడనీయలేదని ఒక కార్యకర్త కన్నీళ్లు పెట్టుకున్నారు. పదవి లేకుండా ఏడాది కూడా ఓపిక పట్టలేదు. నమ్ముకున్న కార్యకర్తల గుండెల మీద తన్ని శత్రువు పంచన చేరారు. మేం కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురికి మంత్రి పదవులిచ్చాం. ఇద్దరిని విప్‌లను చేశాం. మాదిగబిడ్డ అడ్లూరి లక్ష్మణ్‌కు పదవి ఇస్తే ఓర్వలేకనే జీవన్‌రెడ్డి పార్టీ మారారు. ఆయన ముసుగు తొలగింది. విషం బయటపడింది. జగిత్యాలలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా బీఆర్ఎస్‌ను వంద మీటర్ల లోతు గోతిలో పాతిపెడతాం. నువ్వో నేనో తెల్చుకుందాం. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ భ్రమల్లో ఉన్నారు. ఆ కుటుంబాన్ని ఎప్పటికీ అధికారంలోకి రానీయబోం.

## ప్రతి పరీక్షను ఒకటికి రెండు సార్లు

# నిర్ధారించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో సమీక్షించారు. తొలుత ఆయన బ్యారేజీ వద్ద కుంగిన ఏడవ బ్లాక్‌లోని పియర్స్ 20,21,22 వద్ద రిగ్గుల ద్వారా బోర్‌హోల్ డేటా కోసం జరుగుతున్న పనులు, జియోటెక్నికల్, జియోఫిజికల్, జీపీఆర్ పరీక్షల కోసం సేకరించిన నమూనాలను పరిశీలించారు. వీటిని పుణెలోని సెంటర్ ఫర్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సంస్థకు పంపుతామని, ల్యాబ్‌లో పరిశీలన అనంతరం బ్యారేజీ డ్యామేజీపై స్పష్టత వస్తుందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఛైర్మన్ అనిల్ జైన్, ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్త సత్యనారాయణ, బ్యారేజీల పునరుద్ధరణ పనులకోసం ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ పరీక్షిత్ మెహ్రా, ఈఎన్సీ రమేశ్‌బాబు తదితరులు సీఎంకు వివరించారు. డ్రోన్ బేస్డ్ జీపీఆర్ పరీక్షకు సంబంధించి వివరాలు సీఎంకు చెబుతూ ఈ పరీక్ష ద్వారా 20 నుంచి 30 మీటర్ల లోతు వరకు పియర్స్ వద్ద నేల స్వభావాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. డ్రోన్ పనితీరును ప్రయోగాత్మకంగా వివరించారు. సీకెంట్‌ఫైల్స్‌కు సంబంధించి సమాంతర క్రాస్‌హోల్ సెస్మిక్ టెస్ట్ వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకొన్నారు. ప్రతి సందర్భంలోనూ పరీక్షల కచ్చితత్వం ఎంత అని రేవంత్ ఆరా తీశారు.

### సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో స్పష్టత వచ్చిందని, సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సేకరించిన నమూనాలతో వచ్చిన ఫలితాల ఆధారంగానే పనులు చేయాలని, ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని, ప్రతిపనికి వారి ఆమోదం ఉండాలని సూచించారు. ఎన్డీఎస్ఏ సిఫార్సులు, ఇప్పటివరకు చేసిన పరీక్షలు, మిగిలినవి ఏ దశలో ఉన్నాయో అధికారులు వివరించగా.. పూర్తి చేయడానికి ఏ పరీక్షకు ఎంత సమయం పడుతుంది?ఎన్ని బోర్లు బ్యారేజీల వద్దకు తరలించారు తదితర వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే రిగ్గులు బ్యారేజీల వద్దకు వచ్చాయని, ఈ నెలాఖరుకు 100 రిగ్గులు పని చేస్తాయని అధికారులు వివరించారు. మేడిగడ్డ బ్యారేజీ జియో ఫిజికల్, జియో టెక్నికల్ పరీక్షలు మే ఆఖరుకు పూర్తవుతాయని, జూన్ 15 కల్లా సీడబ్ల్యూపీఆర్ఎస్ ఫలితాలు వస్తాయని, వెంటనే డిజైన్ల పని ప్రారంభించి అక్టోబరు ఆఖరుకల్లా పూర్తి చేస్తామని వివరించారు. హైడ్రాలిక్ 2డి మోడల్ స్టడీస్ నవంబరు 15 కల్లా పూర్తవుతాయని, నవంబరు ఆఖరు కల్లా డిజైన్లను సీడబ్ల్యూసీ ఆమోదించడంతో సహా అన్నీ పూర్తయి చేయాల్సిన పనులపై స్పష్టత వస్తుందని అధికారులు వివరించారు. సీకెంట్ ఫైల్స్ దెబ్బతిన్నాయని, అనివార్యంగా వాటిని మార్చాల్సి ఉంటుందని డిజైనర్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి పేర్కొనగా, పరీక్షలు పూర్తి చేయకుండానే ఎలా నిర్ధారణకు వచ్చారని, సగం సగం చేయవద్దని ముఖ్యమంత్రి సూచించారు. 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ కుంగి ఏడవ బ్లాక్ పియర్స్‌లో భారీ పగుళ్లు ఏర్పడినప్పటి నుంచి జరిగిన పరిణామాలను అధికారులు సీఎంకు వివరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మరింత వేగంగా పనులు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్మాణ సంస్థలు పూర్తిగా సహకరించడం లేదని, ఒప్పందంలో లేనివి చేయాల్సి వస్తే ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని, పరీక్షల్లో లోపాలు గుర్తిస్తే అవసరమైన చర్యలు తీసుకోవడానికి మాత్రం వెనుకాడబోమని స్పష్టం చేశారు. పరీక్షల వేగాన్ని మరింత పెంచాలని ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్ సూచించినట్లు తెలిసింది.



## రైతుల పంటను తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలి

- కొత పేరుతో రైతులను వేధిస్తే రైతులతో కలిసి రాస్తారోకో చేస్తా
- అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**భైంసా, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు)**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని కొనుగోలు ప్రారంభించాక సౌకర్యాల లేమి పేరుతో కొనుగోలు ఎందుకు ఆపుతున్నరంటు అధికారుల తీరుపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, రైతుల పలు సమస్యలు విన్నవించడంతో అధికారులతో ఫోన్లో మాట్లాడారు.ట్రాన్స్ పోర్ట్ ప్రాబ్లమ్ ఉందని, సంచులు లేవని జాప్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గతంలో 10 సంవత్సరాల పాలనలో కొనుగోలు కేంద్రాల ద్వారా అనేక దోపిడీ జరిగిందని, రైస్ మిల్లర్లు దోచుకున్నారని, ఇక కోత పేరుతో వేధిస్తే ఊరుకునేదే లేదని, రైస్ మిల్లర్ల నాటకాలు ఇక చెల్లవన్నారు.

## వేములవాడలో సినీనటి పూనమ్ కౌర్ ప్రత్యేక పూజలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 20:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని సినీనటి పూనం కౌర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమం భక్తుల మధ్య భక్తి భావ వాతావరణంలో జరిగింది.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 20**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- పేదల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం
- మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 20**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇల్లులు లబ్దిదారు వేముల లక్ష్మి నిర్మాణం పూర్తి చేసుకోగా ఈరోజు స్థానిక సర్పంచ్ ఆసంపల్లి రజిత తో కలిసి గృహప్రవేశం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ పేద ప్రజల సంతోషమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓరగల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్థానిక నాయకులు ముదిగంటి పవన్ రెడ్డి భరత్ రెడ్డి ఆసంపల్లి రమేష్ దప్పు నరసయ్య లింగంపల్లి మహేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు

# మంత్రి అడ్లూరి ని విమర్శించే నైతిక హక్కు మాజీ మంత్రి కొప్పులకు లేదు

- పదేళ్లు మంత్రిగా ఉన్న ప్రజా సమస్యలు, కార్యకర్తల మనోభావాలను పట్టించుకోని కొప్పుల
- పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి అడ్లూరిపై విమర్శలా..?
- వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి



**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 20:**

గత పదేళ్ళు రాష్ట్ర మంత్రిగా అధికారంలో ఉండి ధర్మపురి నియోజకవర్గానికి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి శూన్యమని, పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్థరహితమని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెల్గటూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం ధర్మపురిలో సంస్కృత కళాశాల మూతపడితే పదేళ్లు మంత్రిగా ఉండి కొప్పుల ఈశ్వర్ పట్టించుకున్న పాపాన పోలేదని, మంత్రి గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అడ్లూరి ప్రత్యేక చొరవ తీసుకొని ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే కళాశాలను ప్రారంభింప చేయించారని, వెల్గటూర్ మండలంలోని చెగ్యాం గ్రామంలో కొన్నేళ్లుగా పరిష్కారం కానీ ఎల్లంపల్లి ముంపు బాధిత కుటుంబాలకు అడ్లూరి గెలిచిన ఆరు నెలల్లోనే రూ. 18 కోట్ల నిధులు మంజూరు చేయించారని అన్నారు. అలాగే జంగల్ నాలా ప్రాజెక్టు పై, రంగదాముని పల్లె చెరువు పై ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, వాటి పునరుద్ధరణ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇన్నిసార్లు ఓడిపోయి ఇప్పుడు గెలిచి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటని కొప్పుల మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి మాట్లాడడం సమంజసం కాదని, రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని గతంలో మేడారం నియోజకవర్గంగా ఉన్న కాలంలో అధికార తెలుగుదేశం పార్టీ నుండి కొప్పుల ఈశ్వర్ పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థి మాలెం మల్లేశం చేతిలో చిత్తుగా ఓడిపోయిన విషయాన్ని మర్చిపోయారని ఎద్దేవా చేశారు. కొప్పుల ఈశ్వర్ మొదటగా గెలిచింది కాంగ్రెస్ పార్టీ మద్దతు( అలయెన్స్) తోనే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా ప్రతి పేదవాడికి అందజేసిన ఘనత అడ్లూరిదని, పార్టీ కార్యకర్తల వద్దనే డబ్బులు వసూలు చేసి దళిత బంధు పథకం మంజూరు చేసిన చరిత్ర కొప్పుల ఈశ్వర్ దని ఆరోపించారు. రైతుల సౌకర్యార్థం ముత్తునూర్ ముక్తేశ్వర స్వామి ఎత్తిపోతల ప్రాజెక్టును పునరుద్ధరించిన ఘనత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దని స్పష్టం చేశారు. గత పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు అందజేశామని అన్నారు. ప్రజా సమస్యలు గాలికొదిలి, పార్టీ కార్యకర్తలను సైతం విస్మరించి ఎన్నికల్లో ఓటమిపాలైన కొప్పుల ఈశ్వర్ ఓటమిని జీర్ణించుకోలేక మంత్రి లక్ష్మణ్ కుమార్ పై లేనిపోని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇకపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదని శైలేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ అనుమాల తిరుపతి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కూస లక్ష్మణ్ యాదవ్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, మేరుగు నరేష్, గంద్ర శ్రీకాంత్ రావు, మేరుగు మురళి, అనుమాల మంజుల, మన్నె జితేందర్, రామగిరి నందయ్య లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

- కలెక్టర్ బి. సత్యప్రసాద్...
- కలెక్టరేట్ లో ఘనంగా మహాత్మ బసవేశ్వరుని జయంతి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 20.**



సోమవారం కలెక్టరేట్‌లో తత్వవేత్త, సామాజిక సంస్కర్త మహాత్మ బసవేశ్వర (బసవన్న) జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు తత్వవేత్తగా బసవేశ్వరుడు సమానత్వాన్ని బోధించారని, అనునభవ మంటపం స్థాపించారని అన్నారు. కుల, లింగ, వర్ణ విభేదాలను వ్యతిరేకించిన మహాత్మా బసవేశ్వరుని తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని అన్నారు. సమాజంలో అహింస ద్వారా సమాజానికి మంచి మార్గాన్ని ఎన్నుకొని జీవించేలా బసవేశ్వడు బోధనలు చేశాడని గుర్తు చేశారు. సమానత్వం, సత్యం, న్యాయం వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంగా మార్చాలని బోధించిన మహానుభావుడు బసవన్న. అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నతంగా జీవించేవిధంగా బసవేశ్వరుడు బరోసా కల్పించాడన్నారు. సమాజ హితం కోసం పాటుబడిన బసవేశ్వరుడి మార్గం అందరికి ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి జి. సునీత, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.




## హేమ్లే ప్రసంజీత్‌కు గౌరవ డాక్టరేట్ సామాజిక సేవలకు గుర్తింపు

**భైంసా, ఏప్రిల్ 20 ( ప్రజా తీర్పు)**

దిబుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి, సమతా సైనిక్ దళ్ సైనిక్ హేమ్లే ప్రసంజీత్‌కు సామాజిక సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లభించింది. మహారాష్ట్రలోని పూణేలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు “డాక్టర్ ఆఫ్ సోషల్ వర్క్” డిగ్రీ పట్టా ప్రదానం చేశారు.ఇంటర్నేషనల్ లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పూణేలోని ఆలంది దేవాచి పరివార్ బ్యాంక్వెట్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.బౌద్ధ ధమ్మ ప్రచారం,విపశ్యన, బాలల విద్య ప్రోత్సాహం, చెడు వ్యసనాల నివారణ, లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన, సామాజిక మరియు విద్యారంగాల్లోఆయన చేసిన విశేష సేవలకు గాను ఈ గౌరవం లభించింది.ఈ కార్యక్రమంలోవిశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ అన్ను కృష్ణ,రిటైర్డ్ కలెక్టర్ డా.సాంబ మోతీరామ్ సర్కుండే, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ డా. సుమిత్ సేన్, రిటైర్డ్ కోర్టు జడ్జి శివదాస్ మహాజన్, తదితరులు పాల్గొన్నారు. వీరంతా హేమ్లే ప్రసంజీత్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రసంజీత్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన సేవలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని, సమాజ చైతన్యం కోసం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, ఏకపాత్రాభినయం, నాటికలు కూడా నిర్వహించారు.

# పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ అంకిత్

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజా తీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 20**



టేకులపల్లి :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం టేకులపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలనిసూచించారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించలేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలనిఆదేశించారు. అనంతరం టేకులపల్లి మండలం నంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలనిసూచించారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఏవో అన్నపూర్ణ, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మలిపెద్ది హనుమంత్ రెడ్డి నూతన వెంచర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



### సొంతింటి కలను నిజం చేయడమే తమ లక్ష్యం

**మేడిపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ మల్కాజ్గిరి హైదరాబాద్ మహానగర శివారు ప్రాంతంలో నివసించే ప్రతి మధ్యతరగతి వ్యక్తి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బిల్డర్ బండి సతీష్ గౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా కాచవాని సింగారం శివారులో నూతనంగా తీర్చిదిద్దిన మలిపెద్ది హనుమంత్ రెడ్డి ఎంక్లేవ్ వెంచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు మలిపెద్ది సుధీర్ రెడ్డి పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లు కన్స్ట్రక్షన్ కంపెనీల నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సతీష్ గౌడ్ మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరంలోని ఉప్పల్ ప్రాంతానికి కేవలం పది నిమిషాల దూరంలో ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ప్రధాన రహదారిని అనుకొని అన్ని రకాల అనుమతులు అన్ని రకాల సదుపాయాలతో ఈ వెంచర్ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. సొంతిల్లు నిర్మించుకునే వారికి, ప్లాట్లపై పెట్టుబడి పెట్టాలి అనుకునే వారికి అత్యంత అనువైన వెంచర్ అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పార్ట్నర్లు స్వామి ఉదయ్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ బండి సంజయ్ కలిసిన బిజెపి వేములవాడ రూరల్ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

**రాజన్న సిరిసిల్ల, వేములవాడ, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు)**

వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ గారి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల సమస్యల పరిష్కారం కొరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది సమస్యలపై సానుకూలంగా స్పందించినఎం పి సంజయ్ కుమార్ కి రూరల్ గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## శ్రీ చౌడాలమ్మ--బీరప్ప పట్నాల మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ లక్ష్మి నరసింహారావు

**(నారకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల) ఏప్రిల్ 20**

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ కుర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడాలమ్మ--బీరప్ప పట్నాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి దేవతలకు పూజలు సమర్పించి, ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని, భక్తి భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సంఘం నిర్వహించిన ఈ మహోత్సవం విజయవంతం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీకి సన్మానం

**జమ్మికుంట ఏప్రిల్ 20 ప్రజాతీర్పు**

ధర్మారం పరిధిలో ఉన్న శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో చైర్మన్ ముద్దమల్ల రవీందర్ అలాగే పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిమాన్వితమైన దుబ్బ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చైర్మన్ అలాగే పాలకవర్గం వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థించారు. దేవస్థానానికి వచ్చేటటువంటి భక్తులకు ప్రజలకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దేవస్థానం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పాలకవర్గం తీసుకువెళ్లాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్ అశోక్, నెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్

**భైంసా, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై జడల రాజేశ్వర్,లబ్ధిదారునికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు సొంత ఇల్లు కలను నిజం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కృషి కొనసాగుతుందనిచెప్పారు.గృహప్రవేశం చేసిన కుటుంబాలతో కలిసి ఆనందాన్ని పంచుకున్న ఆయన, ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వ సహకారం పొందిన లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివాస సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని, పేదల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలకు స్థిర నివాసం లభిస్తూ వారి జీవితం కొత్త దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. అనంతరం దత్త మందిర ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థించారు.ఆలయ పూజారులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**(నారకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల) ఏప్రిల్ 20**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కేజీబీవీలో ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి సోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు..

## బోడుప్పల్ లిటిల్స్ స్కాలర్స్ స్కూల్ కు గ్లోబల్ లీడర్షిప్ అవార్డు

- ఉత్తమ విద్య ప్రమాణాలు, ఆధునిక విద్యా విధానాలు ప్రామాణికంగా అవార్డు.
- ప్రముఖ నటి, ఎంపీ జయప్రద చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్కూల్ యాజమాన్యం.

**బోడుప్పల్, ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని లిటిల్ స్కాలర్స్ స్కూల్ కు గ్లోబల్ లీడర్షిప్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ నటి, ఎంపీ జయప్రద చేతుల మీదుగా స్కూల్ డైరెక్టర్ పూర్ణచ్చందర్ రావు, ప్రిన్సిపల్ ఓంకారేశ్వరి స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఓంకారేశ్వరి మాట్లాడుతూ అత్యుత్తమ విద్యా విధానాలను అవలంబిస్తూ మెరుగైన విద్య అందించడంలో లిటిల్ స్కాలర్ స్కూల్ ముందుంటుందని, ఆధునిక టెక్నాలజీ సహాయంతో విద్యార్థులకు అర్థవంతమైన విద్యా బోధన, స్కూలు యొక్క క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉపాధ్యాయుల అంకితభావం, కృషి పరిగణలో తీసుకొని గ్లోబల్ లీడర్షిప్ అవార్డు అందించడం జరిగిందని, అవార్డు రావడంలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నామని, మేము మరింత మెరుగైన విద్యను విద్యార్థుల భవిష్యత్తుల అనుగుణంగా విద్యను అందించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు.



## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి వైస్ ప్రెసిడెంట్గా నియమితులైన మమ్మాయి రమేష్

**భైంసా, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు )**

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మమ్మాయి రమేష్ గారిని శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు,తెలియజేశారుఈసందర్భంగానారాయణరావుపటేల్ ,మాట్లాడుతూ. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మమ్మాయి రమేష్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.వారి సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించిందని, భవిష్యత్తులో జిల్లా స్థాయిలో పార్టీ మరింత పటిష్టం కావడానికి రమేష్ గారు కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.?తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు మరియు ఘనంగా సన్మానించినందుకు మమ్మాయి రమేష్ గారు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ గారికి, పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని, పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మమ్మాయి రమేష్ గారికి శు భాకాంక్షలు తెలియజేశారు.

## నాలుగు గంటలు.. గాల్లోనే ప్రాణాలు.. 22 మంది విమాన ప్రయాణికులకు నరకం

సాధారణంగా గంటలో ముగిసిపోవాల్సిన ప్రయాణం. కానీ ప్రకృతి కరుణించలేదు. గమ్యం కండ్ల ముందే ఉన్నా భూమిపై అడుగు పెట్టనివ్వలేదు. గంటలపాటు గాల్లో చక్కర్లు, అందులో ఉన్న 22 మంది ప్రయాణికులను ప్రత్యక్ష నరకాన్ని చూపించింది. కింద కమ్ముకున్న దట్టమైన మేఘాలతో కర్ణాటకలోని హుబ్బళ్లిలో దిగాల్సిన ఫ్లై91 విమాన ప్రయాణం మరిచిపోలేని ఓ పీడకలను కండ్ల ముందే చూపించింది. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు శంషాబాద్ నుంచి 22మంది ప్రయాణికులతో బయలుదేరిన ఫ్లై91.. సరిగ్గా సాయంత్రం 4.30గంటలకు హుబ్బళ్లి ఎయిర్పోర్టులో దిగాలి.విమానం టేకాఫ్ అయినప్పుడు వాతావరణం ప్రశాంతంగానే ఉన్నా.. గగనతలంలోకి చేరుకోగానే సీన్ మారిపోయింది.



## శ్రీ సీతారామ,శివాలయ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

### ఎమ్మెల్యేకి స్వాగతం పలకిన ఆలయ నిర్వహకులు

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజాతీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 20**

ఇల్లందు :మండలం పొలారం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామ,శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు,ఆలయ నిర్వహకుల ఆహ్వానం మేరకుహజరై ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పుజా కార్యక్రమాలునిర్వహించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, స్థానిక సర్పంచ్ జర్పుల అంజలి, ఉపసర్పంచ్ ధారవత్ చంద్రశేఖర్,కిన్నెర నర్సయ్య,మోడెం నవిన్,మోడెం సమ్మయ్య, వజ్జ సమ్మయ్య,బానోత్ రమాదేవి,బండి ఆనంద్, దండుగుల శివ స్థానిక నేతలు తదితరులు పాల్గోన్నారు

# రాజారాంపల్లి లో అత్యంత వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజా తీర్పు, ఎండపల్లి), ఏప్రిల్ 20:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో సోమవారం అక్షయ తృతియ శుభ ఘడియల్లో ఆగమ, దేవాలయ జ్యోతిష్య పండితులు, టీటీడీ ఉత్తీర్ణ పండితులు శ్రీ బ్రహ్మశ్రీ ఈదులవాడ వినయ్ శర్మ మరియు వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య, భక్తుల సమక్షంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ గర్భగుడి, దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయానికి భూ విరాళధాత ఏలేటి సరిత- చంద్రారెడ్డి దంపతులు హోమ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, సోమవారం శివాల యానికి భూమి పూజ నిర్వహించడం శుభ ప్రదాయమని గ్రామస్తులంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ఆర్థిక సహకారం అందించడానికి ముందుకు వస్తూ, గ్రామస్తులు ఆధ్యాత్మిక భావనను చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి ఫ్యాక్స్ మాజీ అధ్యక్షుడు మద్దుల గోపాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ మేరుగు జానీ, ఏలేటి శైలేందర్ రెడ్డి, గోపినవేని గంగాచలం యాదవ్, గాదే రవి, పలు గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఆయా రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రిడేషన్ కమిటీ మెంబర్ గా షేక్ సైదా నియామకం

- కమిటీ సభ్యుడు షేక్ సైదాను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు

**(మదు, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ 20**

సూర్యాపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జర్నలిస్ట్ షేక్ సైదా ను సోమవారం జర్నలిస్టులు,టీజేఏ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా కోశాధికారి కొత్తపల్లి మధు సూధన్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ తరపున సూర్యాపేటజిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అవకాశం రావడం గర్వకారణమన్నారు.కమిటీ సభ్యునిగా ఉండేందుకు అతనికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. అర్హులైన జర్నలిస్టుల హక్కుల కోసం యూనియన్ తరపున నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. జర్నలిస్టు యొక్క హక్కులు కాపాడుటకు తన వంతు కృషి చేయాలన్నారు. జర్నలిస్టులకు బస్సు పాసులు పూర్వం మాదిరిగానే కొనసాగేందుకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులందరూ ప్రయత్నం చేయాలన్నారు టీ.జే.ఏ.యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు పడకల గదులు లేదా ఇంటి స్థలం రైల్వే పాస్ పునరుద్ధరణ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొల్లోజు నాగేంద్ర చారి,గోరంట్ల శ్రీనివాస్,భయ్యారపు రవీంద్ర, కొండమీది నరసింహారావు పాల్గొన్నారు.



## పుస్తెలతాడు చోరీ చేసిన వ్యక్తి రిమాండ్

**(నారకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల చందుర్తి) ఏప్రిల్ 20**

పుస్తెలతాడు, ఫోన్ చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన భైరగోని అనిత అనే మహిళకు చెందిన 2.5 తులాల పుస్తెలా తాడు, సెల్ ఫోన్ ను 24.09.2025 రోజున తెల్లవారుజామున ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, అదే మరిగడ్డ గ్రామానికి చెందిన గసికంటి మహేందర్ అనే వ్యక్తి సనుగుల కు చెందిన తన బంధువు జలపతి సహాయం తో దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. విచారణలో అతడు ముత్తూడ్ ఫైనాన్స్ లో పెట్టి 2 లక్షల 40 వేల రూపాయల లోన్ తీసుకున్నట్లు తెలిపాడు. కేసు విచారణలో చక్కచక్కంగా వ్యవహరించిన కానిస్టేబుల్ రవి ని ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు.



## తాటిచెట్టు నుంచి కాలు జారి గాయాలపాలైన గీతాకార్మికుడు సత్యం

### పరమర్శించిన సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్

**(మదు, ప్రజాతీర్పు, సూర్యాపేట) ఏప్రిల్ 20**

హుజూర్ నగర్ గ్రామంలోని లింగగిరి రోడ్ లో గీత కార్మికుడు ఓరుగంటి సత్యం సోమవారం రోజున రోజువారీగా తాటిచెట్టు ఎక్కే క్రమంలో సోమవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారి కిందోప్పడినాడు.అక్కడ ఉన్న తోటి గీత కార్మికులు చూసి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఎడమ మడమ విరిగింది అని తెలిపారు.సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ మాట్లాడుతూ గాయపడిన గీతకార్మికుడి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించి ఆడుకోవాలని కోరారు. ఓరుగంటి సత్యం ను పరామర్శించినా వారిలో కారింగుల వెంకటేశ్వర్లు, రంజిత్ లు ఉన్నారు.



## ప్రజా సమస్యలే పరిష్కారంగా వార్డు సందర్శన కార్యక్రమం పెద్ద లింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఏప్రిల్ 20**

ఏప్రిల్ 20 గ్రామంలోని ప్రతి సోమవారం వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా 3'4 వార్డుల సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ వసంత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలో ఎలాంటి చెత్త వేయవద్దని ప్రతిరోజు చెత్త బండి వస్తుందని తడి పొడి చెత్త సేకరిస్తుందని ప్రజలు చెత్త బండిని మాత్రమే వినియోగించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు ప్రస్తుతం వేసవికాలం కాబట్టి నీటిని వృధా పోనీయకుండా పొదుపుగా వాడుకోవాలని ఆమె కోరారు వార్డులో కొంతమేరకు మురికి కాలువ ధ్వంసం అయిందని త్వరలోనే మరమ్మతులు చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్ వార్డు సభ్యులు బండారి రాని రవి లింగంపల్లి అనిల్ కుమార్ గోడిసెల రజనీకాంత్ దర్శనం మరియా జనగం శ్రీనివాస్ ఆశ లు మల్లవ్వ భాగ్య గ్రామపంచాయతీ సిబ్బందిబాబు దుర్గ ప్రసాద్ లతా తదితరులు పాల్గొన్నారు


# ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం: ఇల్లందులో చైతన్యవంతంగా సాగిన 'పోషక పక్వాడ'!

### శ్రీమతి ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు, మరియు 'పోషక పక్వాడ

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజా తీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 20**



ఇల్లందు :నేటి బాలలే రేపటి పౌరులు.. వారు శారీరకంగా, మానసిక దృఢత్వంతో ఎదిగినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ఈ ఆశయ సాధనలో భాగంగా ఇల్లందు పట్టణంలోని 16,వ వార్డులో 'పోషక పక్వాడ' మరియు బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర ముఖ్య అతిథిగా హాజరై, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లిదొడ్డ కిరణ్ మిత్ర మరియు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి మాట్లాడుతూ, సమాజంలో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు నిశ్శబ్ద శత్రువులని అభివర్ణించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులు తాము తీసుకునే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కేవలం కడుపు నింపుకోవడం ఆహారం కాదు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడమే అసలైన పోషకాహారం" అని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని, ఇతర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం ఒక ప్రభుత్వ వేడుకగా కాకుండా, ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు తేవాలన్నది ప్రధాన ఉద్దేశం. గర్భిణులు సరైన పోషకాలు తీసుకోకపోతే, అది పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై జీవితకాల ప్రభావం చూపుతుంది. మారుతున్న జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, స్థానికంగా లభించే ఆకుకూరలు,పప్పుధాన్యాలు, పండ్లను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు. ప్రజాప్రతినిధులు స్వయంగా వార్డుల్లో పర్యటిస్తూ ఇలాంటి చైతన్యాన్ని తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం, ఆరోగ్యకరమైన ఇల్లందు స్థాపనకు ఒక బలమైన పునాదిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు అని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రంలో చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర సమక్షంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. 12 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీకి చైర్మన్గా కౌన్సిలర్ శ్రీమతి ఉల్లింగ విజయలక్ష్మి ఎన్నుకున్నారు. అనంతరంచైర్మన్ మరియు కౌన్సిలర్ కి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ నీరుడు ఉపేంద్రగారు,అంగన్‌వాడీ సూపర్వైజర్ రోహిణి, టీచర్స్ ధనలక్ష్మి, రత్నకుమారి, మాధవి, తార ఆయాలు సీతారత్నం, అరుణ కుమారి, వార్డు పెద్దలు ఖాదర్, వాసుదేవ్, యూత్ మంచాల ఉదయ్, ఏర్పుల సంతోష్, చిన్ని,కమల్,బాబీ, చంటి, నావతేజ,స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## పాఠశాల నిలుపుదలకు ముందస్తు బడిబాట కార్యక్రమం

**మంథని, ఏప్రిల్20 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని శ్రీరాములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతికి మారనున్న నేపథ్యంలో, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడం వల్ల మూతపడే పరిస్థితి తలెత్తుతోంది. ఈ పరిస్థితిని గమనించిన జడ్ పి హెచ్ఎస్ ఆరెంద పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాడు. పాఠశాలను కాపాడుకోవడం, మూతపడకుండా నిలుపుకోవడం లక్ష్యంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామ సర్పంచ్ నాగుల శారద-రాజయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, వాటిని వినియోగించుకునే విధానంపై వివరించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాల కొనసాగేందుకు కనీసం 20 మంది విద్యార్థులను చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఉచిత మధ్యాహ్న భోజనం, యూనిఫారం, పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలు, నోటు పుస్తకాల వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మూతపడిన పాఠశాలలు తిరిగి ప్రారంభమైన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాల మూతపడకుండా ఉండేందుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, యువత చొరవ తీసుకుని అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ పేదల గుండెల్లో నిలిచిన

### సేవామూర్తి మంత్రి శ్రీధర్ బాబు..

### మాజీ జడ్పీటిసి గంట వెంకటరమణారెడ్డి

**రామగిరి, ఏప్రిల్20 (ప్రజాతీర్పు)**



కల్వచర్ల గ్రామంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జరుగడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మంత్రి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఈ పథకం ద్వారా నిజమైన ఆశ వెలిగిందన్నారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "మాకు ఇల్లు అనేది ఒక కల మాత్రమే. కానీ మంత్రి సహకారంతో ఆ కల నిజమైంది. మా కుటుంబానికి ఇది ఒక కొత్త జీవితానికి ప్రారంభం" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి వాక్యాలను తీవ్రంగా ఖండించిన మండల నాయకులు

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 20**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మా నాయకులు లక్ష్మణ్ కుమార్ మీద చేసిన అనుచిత వాక్యాలను మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం చేస్తున అభివృద్ధిని ఓర్వలేకనే మా మంత్రి మీద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు అన్నారు. ధర్మపురి నియోజకవర్గం గా ఏర్పడ్డ నాటి నుండి ధర్మపురి కి మీరే ఎమ్మెల్యేగా చీఫ్ విప్ గా మంత్రి గా ప్రాతినిధ్యం వహించారు మీ హయాంలో మీరు ధర్మపురిని ఎందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయలేకపోయారూ. ధర్మపురి లోనీ టెలండ్ గ్రామాలకు నీళ్లు అందించలేకపోయారు, ధర్మపురి తలాపన గోదావరి ఉన్న చివరి వరకు అందించలేని స్థితిలో మీరు అప్పుడు ఉన్నారు, మన ప్రాంత నీటిని అప్పటి మంత్రులు వారి నియోజకవర్గాలకు సిద్దిపేట సిరిసిల్లకి తరలించుకుపోతుంటే చూస్తూ ఉన్నారు. మా నాయకులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే గా గెలిచిన నాటినుండి నేటి వరకు ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎల్లవేళల కష్టపడుతున్నారు. మా లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నైట్ కలశాలని ఓపెన్ చేయడం జరిగింది. ధర్మపురి డిగ్రీ కళాశాలని తీసుకురావడం జరిగింది. ధర్మపురిని మీకంటే మంచిగా అభివృద్ధి చేస్తున్నందుకు మొన్న జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికలలో 15 కి 15 స్థానాల్లో మా మా అభ్యర్థులు గెలవడం జరిగింది.మా లక్ష్మణ్ కుమార్ పనితనానికి ధర్మపురి ప్రజలు ఇచ్చిన బహుమతి వీటిని చూసి ఓర్వలేక మీరు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. మా ప్రజా ప్రభుత్వం ఏర్పాటినయిన తరువాత ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ని ఇవ్వడం జరుగుతుంది. మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడం జరిగింది. పేదవాళ్ల సొంత ఇంటి కలని నిజం చేయడానికి మా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చి పేదల కలలు నిజం చేయడానికి ఇళ్లులేని పేదలకి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. గడిచిన 10 సంవత్సరాలలో మీరు అధికారంలో ఉండి కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మా ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలందరికీ రేషన్ కార్డు ఇవ్వడం జరిగింది. ప్రజలందరికీ రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. మొన్ననే రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరానికి 6000 చొప్పున వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఈ రోజు 5 ఎకరాలలోపు ఉన్న రైతులకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు భరోసా ద్వారా నగదును వారికి అందజేయడం జరుగుతుంది. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేకనే మీరు మా ప్రభుత్వం మీద మా లక్ష్మణ్ కుమార్ మీద విషం జిమ్మే ప్రయత్నం చేస్తున్నారు ఇది మీకు తగదు మరొకసారి మీరు మా నాయకుని మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మిమ్మల్ని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ సర్పంచులు కాసరపు భవాని అరవింద్ గౌడ్ కొక్కుల జలంధర్ మ్యాక స్వామి కసం రాజశేఖర్ కాషా అంజలి గంగాధర్ జెల్ల అఖిల అనిల్ రాంరెడ్డి బుర్ర సుధారాణి భూమయ్య గౌడ్ ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముత్యాల స్వామి ఉపసర్పంచ్ అశోక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తెన శివయ్య వుటూరి సతీష్ మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ నాయకులు కొండా వెంకటేష్ గౌడ్ చెవులమద్ది గంగాధర్ కంది వెంకటేష్ లగపతి రెడ్డి చెవులమద్ది రమేష్ సాన కొమురయ్యా నల్ల విక్రమ్ రెడ్డి రామన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతం వచ్చేవరకు రైతు ధాన్యం ఆరబెట్టుకోవాలి

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**



వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్ద తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టి తర్వాతనే ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న, వరి ధాన్యం ఒకే సారి కొనుగోలు చేయడం వలన కొత్తగా ధాన్యం తీసుకువచ్చే రైతులకు స్థల కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం అమ్ముకోవాలనుకుంటే రైతుల యొక్క వ్యవసాయ క్షేత్రాల వద్దనే తేమ శాతం వచ్చే వరకు అరబెట్టుకోవాలని అనంతరం హుస్నాబాద్ మార్కెట్ సెంటర్ కి తీసుకురావాలని తెలిపారు. హుస్నాబాద్ మార్కెట్ సెంటర్ లో కాకుండా పక్కన గల పోతారం ఎస్, అరెపల్లి ఐకేపి సెంటర్ లో కూడా వరి ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ ఎఫ్ఎసి సెంటర్ లో స్థల కొరత ఏర్పడిందనే సమాచారాన్ని గ్రహించి వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్దనే అరబెట్టుకొని లేదా ఇతర సెంటర్లలో అమ్ముకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, డిసిఎస్ ఓ. తనూజ, డిఎం సిఎస్ గోపి కృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఏపీ నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్



కిలోన్నర గంజాయి, ఒక వేయింగ్ మిషన్, నాలుగు బైకులు సీజ్

**మేడిపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగిల్ టీమ్, మేడిపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో గంజాయి అక్రమ రవాణా గుట్టు రట్టైంది. 17-04-2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పీర్జాదిగూడ రాయంచా ఎన్‌క్లేవ్, రోడ్ నెం.8లోని ఓ ఇంటిపై రైడ్ చేశారు. మూడు ప్యాకెట్లలో దాచిన మొత్తం 1.504 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒక వెయింగ్ మెషిన్, మొబైల్ ఫోన్, 4 బైక్‌లను సీజ్ చేశారు. దోతుల పృథ్వీరాజ్, షేక్ సమీర్, మోదపల్లి దయాసాగర్, జంపాల శామ్ కుమార్ అనే నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.ప్రాథమిక విచారణలో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు ప్రాంతం నుంచి గంజాయి తెచ్చుకుని, చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బైక్‌లపై సరఫరా చేస్తూ విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. గంజాయి సరఫరాదారు సురేష్, ఇతర సహచరులు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఈగిల్ టీమ్, మేడిపల్లి పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## అంబెడ్కర్ భవన్ స్థలాన్ని కాపాడండి

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 20**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అంబేడ్కర్ ఫంక్షన్ హాల్ స్థలం ఆక్రమించి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని తక్షణమే ఖాళీ చేయించాలని అసంపూర్తిగా మధ్యలోనే ఆగి పోయిన అంబెడ్కర్ ఫంక్షన్ హాల్ ను పూర్తి చేయాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ కీ వినతి పత్రం ఇచ్చినదళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య,పట్టణ కోశాధికారి గొడిసెల శ్రీహరి గౌరవ సలహాదారులు కామెర దుర్గయ్య,ముఖ్య సలహాదారులు దాసరి భానయ్య, బొంకురి రామచందర్,పట్టణ ఉపాధ్యక్షులు సుంకిత సమ్మయ్య,కుష్ణ పెల్లి రాజలింగు,బందెల మురళి, గొడిసెల చంద్ర మొగిలి,పట్టణ కార్యదర్శులు,పైడిమల్ల చంద్ర శేఖర్,నాతరి కిరణ్,గజ్జల రాంనాథ్,గౌరవ సభ్యులు అంగూరి సుభాష్,ఎలుక ఆకాష్,పట్టి నవీన్,మద్దెల మహేష్,తదితరులు పాల్గొన్నారు.



## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**

మండలంలోని జిల్లెల్ల గడ్డలో గల గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆకర్షణకంగా సందర్శించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థలలో వంట గదులు, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, తరగతి గదులు మరియు వరండాలు, మైదానం చుట్టుపక్కల శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఈ వారం థీమ్ వెల్ఫేర్ వీక్ కార్యాచరణలో జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యా సంస్థలలో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత, పరిశుభ్రత ప్రమాణాలను ప్రణాళిక ప్రకారం అమలు పరచడం కోసం జిల్లా అదికార యంత్రాంగం నోడల్ అధికారులను నియమించి అన్ని గురుకుల మరియు సంక్షేమ విద్యాసంస్థలను సందర్శింప చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంక్షేమ విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ గూర్చి అవగాహన కల్పిస్తూ, పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ డ్రైవ్ లో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ తో కూడిన అలవాట్లను అలవర్చుకోవాలని, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గురుకుల ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. వరండా మరుగుదొడ్లు వంటశాలను వెంటనే శుభ్రంగా కడగాలని ఆదేశించారు. వంట గదికి వెళ్లి ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అన్నం, పాలకూర పప్పు, బెండకాయ కర్రీ, రసం లను పరిశీలించగా పాలకూర పప్పు ఇంత పలచగా ఉండకూడదని పచ్చి పులుసు చేసి రసం అని చెప్పడం ఏంటని వంట సిబ్బందిపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ లో పచ్చీపులుసు ఎక్కడుందని ఎందుకు వండారని మండిపడ్డారు. పచ్చీపులుసు పిల్లలకు పెట్టకూడదని తీసెయ్యాలని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ప్రిన్సిపల్ రాజు తదితరులు ఉన్నారు.

## వాల్ట చట్టం ఉల్లంఘన...విచ్చలవిడిగా బోరు బావుల తవ్వకాలు





- రెడ్డి పెత్తనంతో వేసిన బోరు....
  ఎండిపోతున్న దళిత మహిళ రైతు పొలం

**చిగురుమామిడి ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**

బోలు బావి తవ్వేముందు, బోర్ వేసే ముందు సంబంధిత మండల తహసీల్దార్ ముందస్తు అనుమతి తప్పనిసరి. కానీ ఈ నిబంధనకు తూట్లు పొడుస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. అధికారులు కూడా వారికి వంత పాడడం చేస్తూ ఉండడం గమనార్హం. చిగురుమామిడి మండలంలో అనుమతి లేకుండా వ్యవసాయ బావులు,బోర్ బావుల తవ్వకాలు విచ్చలవిడిగా తవ్వేస్తున్నారు.అందుకు నిదర్శనం నవాబుపేట గ్రామానికి చెందిన కూతురు రవీందర్ రెడ్డి అనే రైతు గత వారం రోజుల నుండి తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ బావి తవ్వకాలు మొదలు పెట్టాడు.రవీందర్ రెడ్డి గత నెల రోజుల క్రితమే తన వ్యవసాయ భూమి పక్కన ఉన్న సర్వే నంబర్ 735,735ఇ కు చెందిన మహిళా రైతు బోయిని లక్ష్మీకి సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే రెండు బోర్లు వేయించాడు. తర్వాత బావులు తవ్వే హిటాచి యంత్రాన్ని తీసుకొచ్చి ఏకంగా బావిని తవ్వించ సాగాడు. అయితే బావే తవ్విస్తున్నాడు కదా అతనితో వాదనేందుకని మహిళ రైతు బోయిని లక్ష్మి ఊరుకుంది. వ్యవసాయ పక్క భూమి వ్యక్తి కదా ఎప్పటికి ఒకరికొకరు చేదోడు వాడుగా ఉంటామనుకొని మహిళా లక్ష్మీ రైతు రవీందర్ రెడ్డి తవ్విస్తున్న బావిని ఆపించలేదు.ఇదే అదనుగా భావించిన రవీందర్ రెడ్డి ఏకంగా బావిలో సైడ్ బోరు వేయడానికి ఆదివారం బోరు లారీ తీసుకొచ్చాడు.రాత్రి ఎవరు గ్రహించరు కదా అని దాదాపు 2 నుండి 3 సైడ్ బోర్లు వేయించాడు.ఇది గమనించిన వ్యవసాయ భూమి పక్కన ఉన్న దళిత వర్గానికి చెందిన మహిళా రైతు లక్ష్మీ వెళ్ళి అడుగగా నా భూమిలో నేను ఏమైనా చేసుకుంటా అడగటానికి మీరెవరని అని వాదించాడు. మహిళా రైతు లక్ష్మీ విషయాన్ని సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అప్పటికే రవీందర్ రెడ్డి తన వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకుని లక్ష్మీని,అక్కడ ఉన్న తన చిన్న కుమారుడు ప్రణయ్ ను నీకు వీలైంది చేసుకోవాదించారు. తెలిసింది.ఇప్పటికే ఎండలు ఎక్కువగా కొడుతున్నాయని తన వ్యవసాయ భూమిలో వేసిన పంటకు సాగు నీరు అందక సగం పంట ఎండిపోయిందని తన వ్యవసాయ భూమి పక్కన ఉన్న భూమి యజమాని రవీందర్ రెడ్డి తమను నష్టపరచాలని శత విధాలుగా ప్రయత్నం చేస్తున్నాడని,గత నెల క్రితమే రెండు బోర్లు వేశాడని, ఇప్పుడు తమకు సమాచారం ఇవ్వకూడా అనుమతులు తీసుకోకుండా బావి తవ్వకం చేస్తున్నాడని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం చిగురుమామిడి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసింది.జీపిఓ శ్రీనివాస్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. విషయం గురించి రెవెన్యూ అధికారులను సమాచారం అడగడానికి ప్రయత్నించగా రైతు భరోసా పథకం ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ మీటింగ్ ఉండడంతో రెవెన్యూ అధికారులు స్పందించలేదు. దీంతో అధికారులు కూడా సదరు వ్యక్తికి సపోర్ట్ చేస్తున్నట్లు వినికిడి.




## గర్భిణి ప్రాణాలతో చెలగాటం.. అభయ ఆసుపత్రి నిర్వాకం

- రెండు రోజులుగా పిల్స్... గర్భస్రావం కాకపోడంతో ఉద్రిక్తత.
- విషయం బయటపడగానే మహిళను పంపించివేసిన యాజమాన్యం.
- భార్యకు ప్రాణాలకు ఏమైన అయితే ఆసుపత్రిదే యాజమాన్యానిదే పూర్తి బాధ్యత: భర్త ఆందోళన
- పోలీసులకు ఫిర్యాదు... చర్యలపై ఉత్కంఠ....

**బోడుప్పల్, ఏప్రిల్20 (ప్రజాతీర్పు)**

బోడుప్పల్ సర్కిల్ లోని అభయ ఆసుపత్రి మరోసారి వివాదంలో చిక్కుకుంది. శృతి (20) అనే గర్భిణి, భర్తతో గొడవ తర్వాత గర్భం తొలగించుకోవాలని నిర్ణయించుకుని ఆసుపత్రిలో చేరినట్టు సమాచారం. అక్కడ డాక్టర్లు రెండు రోజులుగా గర్భస్రావం కోసం మాత్రలు ఇచ్చినప్పటికీ,గర్భస్రావం కాకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం బయటకు రావడంతో ఆసుపత్రి యాజమాన్యంపై అనుమానాలు మరింత పెరిగాయి. ఆరోపణల వెల్లవెత్తడంతో ఘటన వెలుగులోకి వస్తుందన్న భయంతో గర్భిణిని ఆసుపత్రి నుంచి పంపించివేసినట్లు తెలుస్తోంది. సరైన వైద్య పర్యవేక్షణ లేకుండా ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. నా భార్యకు ఏవైనా అపాయం జరిగితే పూర్తిగా ఆసుపత్రి యాజమాన్యానిదే పూర్తి బాధ్యత వహించాలని బాధితురాలి భర్త తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించాడు. ఇక ఈ ఘటనపై భర్త 100కు కాల్ చేసి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ప్రాథమిక వివరాలు సేకరించినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారా....? వైద్యుల పాత్రపై విచారణ జరిపిస్తారా....? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.ఈ వ్యవహారంపై డాక్టర్ ను చరవాణిలో సంప్రందించగా వాళ్ళ ఇష్టానుసారంగానే చేశాం. ప్రైవేట్ ఆసుపత్రుల నిర్లక్ష్యంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.



## బోడుప్పల్ లో నారాయణ హై స్కూల్ గేటుకు తాళం

**బోడుప్పల్, ఏప్రిల్ 20 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధి బోడుప్పల్ లోని నారాయణ హై స్కూల్ ప్రధాన గేటుకు భవన యాజమాన్యం తాళం వేసారు.అగ్రిమెంట్ వివాదం కారణంగా తీసుకున్న ఈ చర్యతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ యాజమాన్యం ప్రకారం, భవనంపై తమకు 2027 మార్చి వరకు లీజ్ ఒప్పందం ఉన్నదని చెబుతోంది. అయితే భవన యాజమాన్యం మాత్రం అగ్రిమెంట్ గడువు ఇప్పటికే ముగిసిందని వాదిస్తోంది. ఈ భిన్న అభిప్రాయాల మధ్య వివాదం మరింత ముదిరింది. ఇదే సమయంలో గ్లోబల్ మైండ్ స్కూల్ యాజమాన్యం జనవరి 2న భవన యజమానులతో 10 సంవత్సరాల లీజ్ ఒప్పందం చేసుకున్నామని వెల్లడించింది. ఏప్రిల్ 17 వరకు నారాయణ హై స్కూల్ పరీక్షలు ఉన్నందున అప్పటివరకు ఎటువంటి జోక్యం చేసుకోలేదని, కొత్త అకాడమిక్ ఇయర్ కోసం భవనం స్వాధీనం చేసుకోవడానికి ఈరోజు వచ్చామని తెలిపింది. గత మూడు నెలలుగా నారాయణ హై స్కూల్ గేటు ముందు అడ్మిషన్ ప్రక్రియ కూడా నిర్వహిస్తున్నామని పేర్కొంది.అదనంగా, నారాయణ హై స్కూల్‌కు అవసరమైన అనుమతులు లేవని, దీనిపై ఎంఈఓ, డీఈఓ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారని గ్లోబల్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఆరోపించింది. మరోవైపు, నారాయణ హై స్కూల్ యాజమాన్యం మాత్రం వచ్చే అకాడమిక్ ఇయర్ నాటికి భవనాన్ని ఖాళీ చేస్తామని స్పష్టం చేసింది.ఈ ఘటనపై ఇరువర్గాలు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నాయి.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అధికారులు త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని షాపుల వేలంపై హైకోర్టును ఆశ్రయించిన 2 బి హెచ్ కె జెఏసీ

**(వినోద్, ప్రజాతీర్పు,మేడ్చల్ మల్కాజిగిరి ) ఏప్రిల్ 20 :**

డబుల్ బెడ్ రూమ్ (2 బి హెచ్ కె ) సముదాయాలలో ఉన్న వాణిజ్య షాపులను ప్రభుత్వం విక్రయించడాన్ని సవాలు చేస్తూ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2 బి హెచ్ కె జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సభ్యులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ?భవన సముదాయాల్లోని (మాక్) సొసైటీలు మరియు ఫెడరల్ సొసైటీలను సంప్రదించకుండానే అధికారులు షాపులను వేలం వేయడాన్ని జేఏసీ తప్పుబట్టింది. ఈ పిటిషన్‌పై వాదోపవాదాలు విన్న గౌరవ న్యాయమూర్తి.. షాపులను విక్రయించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిదని హౌసింగ్ అధికారులను ప్రశ్నించారు. దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని కోర్టు అధికారులను ఆదేశించింది. ?కోర్టు తదుపరి వాయిదాను జూన్ నెలకు వాయిదా వేసింది. నివాసితుల హక్కుల కోసం చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని జేఏసీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.



## జగత్ప్రసూతికాలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

- సౌందర్యలహరి, శివానందలహరి పారాయణం చేస్తున్న సువాసినీలు

**( వకుళాభరణ భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 20**

కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయ వార్షికోత్సవం రెండవ రోజైన సోమవారం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అమ్మవారు జగత్ప్రసూతికాలంకరణలో(పసుపుతో అలంకరణ) భక్తులకు ధర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పండితులు చండీహోమం, సుబ్రహ్మణ్య హోమం నిర్వహించారు. కృత్తిక నక్షత్రం పురస్కరించుకుని శ్రీవల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారికి ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు గావించారు. సువాసినీలు సౌందర్యలహరి, శివానందలహరి పారాయణం చేశారు. పసుపు అలంకరణ అనంతరం అమ్మవారికి విశేష అలంకరణ చేసి, ప్రత్యేక హారతులిచ్చి, పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, ముక్క ప్రభాకర్, హరిచంద్ర ప్రసాద్, పడకంటి వినోద్, మోటూరి ఆంజనేయులు, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, కార్పోరేటర్ల వంగల పవన్, బండారి వేణు, మాజీ కార్పోరేటర్ వంగల శ్రీదేవితో పాటు భక్తులు పాల్గొన్నారు.



## శిశుమందిర్ అభివృద్ధికి సహకరిస్తా

### కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు )**
**బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 20**

కరీంనగర్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలపై వివరణ ఇవ్వడానికి పాఠశాల ప్రతినిధుల బృందం ఈరోజు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ బృందంలో కార్యదర్శులు ఎలగందుల సత్యనారాయణ, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర రణధీర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదల వంటి అంశాలను వివరించారు. శిశుమందిర్ పాఠశాలలు మెరుగైన విద్యతో పాటు సద్గుణాలు, సంస్కారాలను పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి ప్రశంసించారు. తాను కూడా శిశుమందిర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొంటూ, శిశుమందిర్ పాఠశాలల బలోపేతం దేశ నిర్మాణానికి శుభసూచకమని అభిప్రాయపడ్డారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



## భారతరత్న డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ స్ఫూర్తితో రైతు- అన్నదానం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్, 20**

తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే రైతుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ సంస్థ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని తెలిపారు .సంస్థ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 20వ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతరత్న అవార్డు గ్రహీత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ స్ఫూర్తితో రైతు- అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు. గత 20 వారాలుగా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే రైతులకు కార్మికులకు అన్నదానం అందిస్తున్నామని పేర్కొన్నారు.. తాము నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమ సంస్థకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 20**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వంగల చక్రపాణి, కార్యదర్శి దామెర విజయ్, మాజీ అధ్యక్షుడు బాసబోయిన పోతరాజులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీఏ జాబితాలో తమ సంఘం మొదటి సీరియల్ నెంబర్ లో అధికారికంగా ఉన్నప్పటికీ కులగణనలో లేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉండే అగ్నికుల క్షత్రియ అనే జాబితాలో గంగపుత్రులను చేర్చారని అసహనం వ్యక్తం చేశారు ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ బీసీ ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మెట్టు సాయికుమార్లు స్పందించి తమ సంఘాన్ని గుల గణన జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో గంగపుత్ర కులస్తులందరూ రాష్ట్రవ్యాప్తంగా ఏకమై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దామీర సదానందం, ప్రధాన కార్యదర్శి మాదరబోయిన మల్లేష్, కోశాధికారి పెద్దపల్లి రామస్వామి, మాజీ ఉపాధ్యక్షుడు బాసబోయిన యుగేందర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చౌదరిగూడ వెంకటాద్రి టౌన్‌షిప్‌లో చలివేంద్ర ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 20**



మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం వార్డు-8 లోని సామాజిక సేవలో ఎస్ వై ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ సామల యాదగిరి ఆధ్వర్యంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బి ఆర్ ఎస్ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాలను, యాదిరెడ్డిలతో రెడ్డిలతో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..నేడు 9 మజ్జిగ మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోచారం పరిధిలోని వివిధ కాలనీల బస్ స్టాప్ ల వద్ద చలివేంద్రాల కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని అన్నారు. సామల యాదిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయబడుతూ.. ఇలా ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రత వల్ల రోడ్డు మీదకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు దాహార్తికి లోనవుతున్నారని, ఈ పరిస్థితి గ్రహించి అనేక సెంటర్లలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఎంతోమంది ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ఇది తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నానని, అందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి సామల సందీప్ రెడ్డి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఇంతటి మంచినీటి ఎద్దడి ఏర్పడిందని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోయి, బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని మల్లారెడ్డి జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రూప్ సభ్యులు ఎస్ వై ఆర్ యువకులకు నాయకులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రెడ్డియ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, సామల కొండల రెడ్డి, కందుల నవీన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల విద్యార్థులకు మెరుగైన ఫలితాలు

- మైనార్టీ గురుకుల కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పడిశెట్టి సంపత్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 20**



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2026 విద్య సంవత్సరానికి సంబందించిన ప్రథమ , ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మానకొండూర్ బాలుర -1 ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఎంపీసీ / బైపీసీ విభాగంలో హుజురాబాద్ బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎన్ రాజకుమార్ స్వామి 948 /1000 , అంజన్న 900 /1000 ఎం రాహుల్ 916 /1000 , శ్రీనాథ్ రెడ్డి 913 /1000 సాధించినట్టు చెప్పారు. అలాగే ప్రథమ సంవత్సరంలో మొహమ్మద్ హనీఫ్ 447 /470 , మొహమ్మద్ సమీర్ 445 /470 , షేర్ ఖాన్ 431 /440 , పి రోహిత్ 431 /440 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో మానకొండూర్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మనోజ్ 460 /500 , ఎండీ రెహాన్ 446 /500 రాజేష్ 442 /500 ఎంసాగర్ 433 /500 ద్వితీయ సంవత్సరంలో ఎండీ అష్రాఫ్ 866 /1000 సి హెచ్ చందు 857 /1000 , డి అభిషేక్ 828 /1000 మార్కులు సాధించారని సంపత్ తెలిపారు. అదేవిధంగా బాలికల కళాశాలల్లో కరీంనగర్ గర్ల్స్ -2 ఎంపీసీ / బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో తబస్సుమ్ లారా 988 /1000 ,అఫ్రీన్ ఫాతిమా 982 /1000, సాజిదా 981 /1000 అలాగే 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు గణనీయంగా ఉన్నారని తెలిపారు.ప్రథమ సంవత్సరంలో అలీజా మరియం 459 /470 , మెహరోజ్ తంకీన్ 458 /470 , షైక్ సుహానా 450 /470 లతో 400 పైగా మార్కులు సాధించిన వారు 30 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ ఎన్ సరిత ఈ సందర్భంగా తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో చొప్పదండి బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో జాస్మిన్ 965 /1000 , మౌనిక 959 /1000 , పావని 957 /1000 , శీరీన్ 950 /1000 , రుత్విక 933 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ జి వారుణీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి , ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్య విధానం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మైనారిటీ గురుకులాల కో ఆర్డినేటర్ రమేష్ లాల్ హత్కర్, విజిలెన్సు అధికారులు ఎండి అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ , అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎండి మీరాజ్, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనారిటీ గురుకులాల సొసైటీ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ బి షఫీఉల్లా , డిఐఓ సుభాన్ లకు ప్రిన్సిపాళ్లు కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని ఈ అవకాశాన్ని మైనారిటీలు వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 7995057932 కు సంప్రదించాలని కోరారు.



## ఆరోగ్యశ్రీతో రూ.10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం:కేఎల్ఆర్.

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.20**

మహేశ్వరం నియోజకవర్గంలో పేదలకు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దాదాపు 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు.మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే చెక్కులు అందజేయడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు.పేదలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తోందని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి సహాయనిధికి నిధులు ఎటువంటి తగ్గింపు లేకుండా కొనసాగుతున్నాయని కేఎల్ఆర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జల్‌పల్లి సర్కిల్‌లో జనగణన శిక్షణ కేంద్రంపై ఆకస్మిక తనిఖీ



**(వైయాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.20**

జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని ప్రిన్సెస్ ఈఎస్ఐఎన్ హై స్కూల్‌లో జరుగుతున్న జనగణన శిక్షణా కేంద్రాన్ని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ మేడమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు.మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడే జనాభా లెక్కలను నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.మొదటి విడతలో ఇంటింటి వివరాల సేకరణలో భాగంగా ప్రతి ఎన్యూమరేటర్ 200 నుండి 250 ఇళ్లకు సంబంధించిన సమాచారం,సుమారు 800 మంది జనాభా వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.సెన్సస్ 2027 శిక్షణా కార్యక్రమానికి కేటాయించబడిన ఉద్యోగులు తప్పనిసరిగా హాజరు కావాలని, లేనిపక్షంలో సెన్సస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్ రామ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వినయ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు ఆయేషా, జ్యోతి, స్వప్న, వినీత్, సుధాకర్, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వికలాంగుల హక్కుల చట్టం-2016 దశాబ్ది -- సమస్యల పరిష్కారంపై దృష్టి

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 20**



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో విశ్వవిద్యాలయ వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం-2016 దశాబ్ది దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడారు. వికలాంగుల హక్కుల చట్టం అమల్లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా దివ్యాంగుల జీవితాల్లో ఆశించిన మార్పులు కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే దివ్యాంగ విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో దివ్యాంగులకు నాణ్యమైన విద్యతో పాటు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగ ఉద్యమ నేత మొక్క ఉపేందర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు పీహెచ్డీ కి మార్గదర్శకం ఇవ్వాలన్న చాలా ఆలోచించే ప్రొఫెసర్ ఉన్నారు. ఒకవేళ అనుకోకుండా ప్రొఫెసర్ని డిపార్ట్మెంట్ సెలక్ట్ చేసినట్టయితే నేను సెలెక్ట్ చేసుకున్న స్కాలర్ వి కావు వేరే ప్రొఫెసర్ చూసుకో అంటూ, వికలాంగుల మీద చిన్న చూపు చూస్తారు. మీరు పిహెచ్డి చేసుకొని ఏం చేస్తారు. కాళ్ళు లేక తిరగలేని పరిస్థితి మీది, వికలత్వంతో బాధపడుకుంటూ పిహెచ్డి చేయడం అవసరమా.?. నీకు మార్గదర్శకత్వం ఇచ్చేంత తీరికలేదు అంటూ, వేరే ప్రొఫెసర్ ను చూసుకో అని కించపరుస్తూ ఉంటారు. మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో దివ్యంగా పరిశోధన విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అది అందరికీ చెప్పుకోలేకపోతున్నారని, కాల పరిమితి లేకుండా పిహెచ్డీలు ఎప్పుడైనా సబ్మిషన్ చేసుకునే అవకాశం కల్పించాలని యూజిసి కి విద్యాశాఖ లేఖ రాయాలన్నారు. యూనివర్సిటీ ఉపకలపతులు గాని,రాష్ట్ర గవర్నర్ ద్వారా యూజిసి కి నివేదిక పంపాలనన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. చట్టసభల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం, జైపాల్ రెడ్డి పేరుతో మిని విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లాకు ఐదు కోట్లు నిధులు కేటాయించడం, ప్రైవేట్ రంగంలో శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పించడం, షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయల రుణాన్ని పూర్తి సబ్సిడీతో మంజూరు చేయడం, ప్రభుత్వ-- ప్రైవేట్ రంగాల్లో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకుడు మొక్క ఉపేందర్, డాక్టర్ ఎన్ అశోక్, పరిశోధక విద్యార్థి పల్స ఆంజనేయులు గౌడ్, మారవేణి చంద్రశేఖర్ యాదవ్,మొహమ్మద్ మున్నా, బుచ్చి రాములు, వేణు గౌడ్, ధానమ్మ, వెంకటేష్ జగన్, వెంకట్, రాజలక్ష్మి, గోలి ప్రభాకర్, వంశ రాజు రామచందర్, మరుగుజ్జు సంఘం ఉపాధ్యక్షులు సైదులు, మొనార్ దుర్గా ప్రసాద్ , సుతారి సతీష్ ,పంది శ్రీను, ఉదయ్వ టీమ్ సభ్యులు కోమరు మల్లు, పాండు యాదవ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతపై అలర్ట్ - అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

- రంగారెడ్డి జిల్లాలో హీట్‌వేవ్ నేపథ్యంలో సమీక్ష సమావేశం

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.20**

వేసవి కాలంలో జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.బయటకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని,ప్రజలు తరచూ నీరు,మజ్జిగ,పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.



హీట్‌వేవ్ ప్రభావంతో అలసట, తలనొప్పి, వాంతులు, అధిక చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు.కూలీలు,కార్మికులు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని తెలిపారు.బస్ స్టాండ్‌లు,రైల్వే స్టేషన్‌ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని,వరి కొనుగోలు కేంద్రాల్లో షెడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలని,ప్రైవేట్ ఆసుపత్రుల్లో డాక్టర్లు,సిబ్బంది,మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అదేవిధంగా వేసవిలో అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, వీఆర్వో సంగీత,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వృత్తిని దైవకార్యంగా భావించి కష్టపడి పని చేయడం నిజమైన దేశభక్తి

**మెదక్,ఏప్రిల్ 20(ప్రజా తీర్పు ):**

కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరపున నిర్వహించిన బసవేశ్వర 893 వ జయంతోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి అనే బసవన్న సందేశం నేటికీ కాలానుగుణ ఔచిత్యాన్ని చాటి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మెదక్ జిల్లా లింగాయత్ సమాజం అధ్యక్షుడు లింగన్న మల్లప్ప గౌరవ అధ్యక్షులు పి.డి ఆనందం జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేశం కోశాధికారి ప్రభు కుమార్ శెట్టి శ్రీకాంత్ తప్ప నత్తటి సందీప్ కుమార్ తదితరులు వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**మెదక్, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు ):**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మోప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మోప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వ మొండి వైఖరి సరికాదు

- ప్రజల ఉసురు పోసుకోవద్దు
- కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తగ్గకపోతే హుజూరాబాద్ సత్తా చూపెడుతం
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 20**

హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం నేడు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మొండి వైఖరి ప్రదర్శిస్తూ ప్రజల ఉసురు పోసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. జెఏసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ, కీడు, హాని తలపెట్టే కార్యక్రమాలు చేపట్టవద్దన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతాన్ని నేడు అశాంతిగా మార్చారని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామనే ప్రకటన, నిర్ణయంతో గందరగోళ పరిస్థితులు సృష్టించారని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దని నెల రోజులుగా ప్రజలు ఆందోళలు, నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరితోనే ఉందన్నారు. ప్రజలు అన్ని పార్టీలు ,అన్ని సంఘాలు ఒక్కటై జేఏసీగా ముక్తకంఠంతో నినదించిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. నిన్నటి రోజున రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా మనసు మార్చాలని, ప్రజలంతా మూకుమ్మడిగా మల్లన్న దేవుని పట్నాలు వేసి దేవుణ్ణి వేడుకునే దయనీయ పరిస్థితుల్లో ప్రజానికం ఉండడం ఎంతో ఆవేదన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వానికి మొండి పట్టుదల మంచిది కాదని, ప్రజల ఉసురుపోసుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, హుజురాబాద్ సత్త చూపెడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.జె ఎ సి అఖిలపక్షం నాయకులు ఈశ్వర్ రెడ్డి రత్నం కొలిపాక సమ్మయ్య తునికి సమ్మయ్య ప్రభాకర్ రావు జైపాల్ రెడ్డి బిజెపి పట్టణ మండల అధ్యక్షులు తుర్పాటి రాజు, పారుపల్లి కొండాల్ రెడ్డి కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్ నరాల రాజశకర్ కొలిపాక వెంకటేష్ చైతన్య రెడ్డి దేవా గౌడ్ సహదేవ్ పున్నం చందర్ వాసల చిరంజీవి వెంకట్రావు ఇనుగాల తిరుపతి రెడ్డి మల్లారెడ్డి యాట రాజేష్ ఖన్నా పురాణం శ్రీనివాస్ గండు కుమార్ తూర్పాటి రమేష్ వివిధ గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజాతీర్పు, మేడ్చల్ మల్కాజిగిరి) ఏప్రిల్ 20**

ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఆశా వర్కర్లు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తగిన వేతనాలు లేకపోవడం, పారితోషికాలపైనే ఆధారపడి పనిచేయాల్సి వస్తోందని తెలిపారు. పలు మార్లు ధర్నాలు నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇళు లేక కిరాయి ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు. ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విధుల నిర్వహణకు అవసరమైన మొబైల్ ఫోన్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే. సంబంధిత అంశాలను ప్రభుత్వానికి తెలియజేసి సానుకూల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**మెదక్, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు ):**

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (74) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి నిర్వహించినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## 2027 -పూర్తిగా డిజిటల్ జనగణన కలెక్టర్

**మెదక్, ఏప్రిల్ 20 (ప్రజా తీర్పు ):**

2027 - డిజిటల్ జనగణన అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అన్నారు కౌడిపల్లి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్యుమరేటర్ సూపర్వైజర్లకు జనగణన-2027 నిర్వహణలో భాగంగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్లుకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలన్నారు ఈ శిక్షణ మూడు రోజులు పాటు కొనసాగుతుందని ప్రశ్నలు సమాధానాల రూపంలో జనగణన కు సంబంధించివారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ సంబంధిత ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తీసుకొచ్చిన డీలిమిటేషన్ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు వెనుక ఉన్న అసలు వ్యూహం ఏంటి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 20**



ఇది కేవలం జనాభాకు తగ్గట్టుగా సీట్లు పెంచే ప్రక్రియ మహిళలకు రిజర్వేషన్ మాత్రమే కాదు,ఎన్నికల ఫలితాలను పోలింగ్‌కు ముందే ఫిక్స్ చేసుకునే ఒక భారీ రాజకీయ కుట్ర. ఈ ప్లాన్ ఎంత లోతుగా ఉందంటే, నియోజకవర్గాల సరిహద్దులను తమకు నచ్చినట్లు మార్చుకోవడమే కాకుండా, దానిపై ఎవరూ కోర్టుకు వెళ్లకుండా చట్టంలోనే ఓ గట్టి లాక్ వేశారు. ఈ కుట్రకు అసలు సిసలు ఉదాహరణ అస్సాం. అక్కడ డీలిమిటేషన్ పేరుతో బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో చూస్తే మైండ్ బ్లాక్ అవుతుంది. జనాభా లెక్కల కంటే కూడా ఓట్ల లెక్కలకే అక్కడ ప్రాధాన్యత ఇచ్చారు.లి బీజేపీ పార్టీకి అనుకూలంగా లేని ఓటర్లు లేదా విపక్షాల బలం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముక్కలు, ముక్కలు చేసి వాటిని వేర్వేరు నియోజకవర్గాల్లో కలిపేశారు. దీనివల్ల ఆ ఓట్లు చీలిపోయి, ప్రతిపక్షం గెలిచే అవకాశం లేకుండా చేశారు. అస్సాంలో ఈ ప్లాన్ వర్కౌట్ అవ్వడంతో, అదే ఫార్ములాను ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేసి శాశ్వత అధికారం సాధించాలని చూశారు. ఈ బిల్లులో ఉన్న అత్యంత భయంకరమైన విషయం ఏమిటంటే, డీలిమిటేషన్ కమిషన్ నిర్ణయాలను కోర్టులో సవాలు చేసే హక్కు ఎవరికీ ఉండదు. కమిషన్ కూడా కేంద్రం నియమిస్తుంది, రాజ్యాంగంలోని కొన్ని లొసుగులను వాడుకుని, న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోలేని విధంగా కట్టడి చేశారు. పైగా ఈ సరిహద్దులు గీసే కమిషన్ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు వినే వ్యక్తుల చేతుల్లో ఉంటుంది. అంటే, తమకు ఎక్కడ ఓట్లు పడతాయో అక్కడ నియోజకవర్గాన్ని పెద్దది చేయడం, విపక్షాలకు పట్టున్న చోట సరిహద్దులను అస్తవ్యస్తం చేయడం ద్వారా ఎన్నికల ముందే సగం విజయం ఖరారు చేసుకోవాలనేది వారి ఎత్తుగడ. ఇక డీలిమిటేషన్ తర్వాత వచ్చే నెక్స్ట్ స్టెప్ 'ఒకే దేశం - ఒకే ఎన్నిక' జమిలి ఎన్నికలు కొత్తగా మారిన సరిహద్దుల వల్ల ప్రాంతీయ పార్టీలు తమ ఏరియాల మీద పట్టు కోల్పోయి అయోమయంలో ఉన్నప్పుడే,దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు పెట్టడం వీరి అసలు ప్లాన్. ఒకవైపు సరిహద్దుల మార్పుతో విపక్షాల ఓటు బ్యాంకును దెబ్బతీయడం, మరోవైపు జాతీయ అంశాలను తెరపైకి తెచ్చి జమిలి ఎన్నికల ద్వారా ప్రాంతీయ పార్టీల ఉనికిని లేకుండా చేయడం..ఇదీ దీజీు అసలు ప్లాన్.ఇలా ఒకదానితో ఒకటి లింక్ పెట్టి, మళ్ళీ మళ్ళీ అధికారంలోకి రావాలని చూసిన బీజేపీ కుట్రలు, ఈ బిల్లు వీగిపోవడంతో ప్రస్తుతానికి బయటపడ్డాయి. కె.బి-రామ్మోహన్ పద్మశాలి. ఉపాధ్యక్షులు తెలంగాణ చేనేత ఐక్యవేదిక.సీనియర్ కాంగ్రెస్ నాయకులు.

## ముంబై గెలుపు బాట.. గుజరాత్‌పై భారీ విజయం

### తిలక్ వర్మ సూపర్ సెంచరీ

వరుసగా నాలుగు ఓటముల తర్వాత ముంబై ఇండియన్స్ మళ్లీ గెలుపుబాట పట్టింది. సోమవారం ఇక్కడ పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో గుజరాత్ టైటాన్స్‌ను 99 పరుగుల తేడాతో చిత్తుచేసి భారీ విజయాన్ని నమోదుచేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. తిలక్ వర్మ (45 బంతుల్లో 101 నాటౌట్, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు), నమన్ ధీర్ (32 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 199 రన్స్ చేసింది. ఛేదనలో టైటాన్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. ముంబై బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి ఆ జట్టును 15.5 ఓవర్లలో 100 పరుగులకే కట్టడిచేశారు. వాషింగ్టన్ సుందర్ (26) టాప్ స్కోరర్. మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అశ్వని కుమార్ (4/24) నాలుగు వికెట్లు తీయగా ఘజన్‌ఫర్, మిచెల్ శాంట్నర్ తలా రెండు వికెట్లు పడగొట్టి టైటాన్స్‌ను కోలుకోనీయకుండా చేశారు. హ్యాట్రిక్ విజయాల తర్వాత టైటాన్స్ మళ్లీ ఓడగా ఆ జట్టుకు టోర్నీలో ఇది మూడో పరాభవం.

**తిలక్ షో**

తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై.. రబాడా (3/33) విజృంభణతో పవర్ ప్లేలో డికాక్ (13), దానిష్ (2), సూర్యకుమార్ (15) వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో నమన్‌తో కలిసి తిలక్ ముంబై ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించాడు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 52 పరుగులు జోడించగా నమన్ నిష్క్రమించినా హార్దిక్ (15)అండగా తిలక్ రెచ్చిపోయాడు. 22 బంతుల్లో 19 పరుగులే చేసిన అతడు.. ప్రసిద్ధ్ 15వ ఓవర్లో గేర్ మార్చి 6, 4, 4 బాదాడు. అదే ఊపులో రషీద్ ఓవర్లోనూ రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. అశోక్ 18వ ఓవర్లో మూడు సిక్స్‌లు, రెండు బౌండరీలు దంచాడు. ఆఖరి ఓవర్లోనూ రెండేసి సిక్స్‌లు, ఫోర్లతో 22 రన్స్ రాబట్టి తన ఐపీఎల్ కెరీర్‌లో మొదటి శ ే త ే క ా ని ్న నమోదుచేశాడు. మొదట 19 బంతుల్లో 22 రన్స్ మాత్రమే చేసిన అతడు.. తర్వాత 23 బంతుల్లో 82 పరుగులు రాబట్టడం గమనార్హం.



**సంక్షిప్త స్కోర్లు**

**ముంబై: 20 ఓవర్లకు 199/5 (తిలక్ 101లి, నమన్ 45, రబాడా 3/33, సిరాజ్ 1/25); గుజరాత్: 15.5 ఓవర్లకు 100 ఆలౌట్ (వాషింగ్టన్ 26, షారుక్ 17, అశ్వని 4/24, ఘజన్‌ఫర్ 2/17)**

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020